Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com
# ప్రజా మంటలు
తెలంగాణ జాతీయ దినపత్రిక
సంపుటి : 4 సంచిక : 182
పేజీలు - 8 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు



## ప్రభుత్వమంటే రియల్ వ్యాపారం కాదు



3లో..

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## బిఆర్ఎస్‌ను బద్నాం చేసే క్రమంలో
# రైతు ప్రయోజనాలకు దెబ్బ



- 1న చలో మేడిగడ్డకు బిఆర్ఎస్ పిలుపు
- కాళేశ్వరంపై రేవంత్ కుట్రలు బహిర్గతం చేస్తాం
- కాళేశ్వరం కొట్టుకుపోవాలన్నదే కాంగ్రెస్ నేతల ప్లాన్
- మరమ్మత్తులు చేయాల్సింది పోయి విమర్శలతో కాలయాపన
- తెలంగాణలో ఎత్తిపోతలకు తప్ప మరో మార్గం లేదు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్,ఫిబ్రవరి27 : కాళేశ్వరం ప్రాజెక్టును కూల్చే కుట్ర చేస్తున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వం పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. తమపై తప్పులు తోసే ప్రయత్నంలో భాగంగా కాళేశ్వరాన్ని తక్కువ చేసి చూపే ప ÷-రయత్నాలు చేస్తున్నారని నిప్పులు చెరిగారు. కాళేశ్వరంలో నిజానిజాలను తెలియచేసేందుకు మార్చి1న 'ఛలో మేడిగడ్డ'కు కెటిఆర్ పిలుపునిచ్చారు. మంగళవారం నాడు మాజీమంత్రులతో కలసి తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన కేటీఆర్.. రేవంత్ సర్కార్‌పై తీవ్ర విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన 3 బ్యారేజీలు కొట్టుకుపోవాలని సీఎం రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. మేడిగడ్డకు తక్షణమే మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో అనేక ప్రాజెక్టులకు ఇలాంటి దుస్థితి వచ్చిందని కొన్ని మిగతా 3లో..



## మరో రెండు
# గ్యారెంటీలకు శ్రీకారం

- అమల్లోకి వచ్చిన గృహజ్యోతి, 500కే సిలిండర్ పథకాలు
- సచివాలయంలో లాంఛనంగా ప్రారంభించిన సిఎం
- సోనియా మాట ఇస్తే శిలాశాసనమన్న రేవంత్ రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి 27 : కాంగ్రెస్ హామీ ఇచ్చిన మేరకు మరో గ్యారెంటీలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మాటిస్తే కాంగ్రెస్ వెనకడుగు వేయబోదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇక సోనియాగాంధీ మాటిస్తే అది శిలాశాసనమని చెప్పారు. సెక్రటేరియట్‌లో 200 యూనిట్ల ఫ్రీ కరెంట్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. ఇచ్చిన మాట ప్రకారం హామీలు అమలు చేస్తున్నామని చెప్పారు. పేదల ఇండ్లలో వెలుగులు నింపుతున్నా మన్నారు. చేవెళ్లలో లక్షమంది మహిళల ముందు రెండు గ్యారంటీలను ప్రారంభించాలను కున్నాం కానీ ..మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక కోడ్ వల్ల చేవెళ్లలో ప్రారంభించలేక పోయామని సిఎం అన్నారు. అందుకే సెక్రటేరియట్ లో రెండు గ్యారంటీలను ప్రారంభిస్తున్నామని చెప్పారు. పేదలకు గ్యాస్ సిలిండర్ ఇవ్వాలన్న ఆలోచన కాంగ్రెస్ దేనన్నారు. ఆనాడు దీపం పథకం కింద మహిళలకు రూ. 400 లకే కాంగ్రెస్ గ్యాస్ సిలిండర్ ఇచ్చిందన్నారు. బీజేపీ వచ్చాక గ్యాస్ సిలిండర్ ధర రూ.1200 లకు పెరిగింది మిగతా 3లో..



## రాడిసన్ డ్రగ్స్ కేసులో
# కీలక పరిణామం



- తెరపైకి డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి పేరు
- సినీ సెలబ్రిటీల పాత్రపైనా పోలీసులు ఆరా

హైదరాబాద్,ఫిబ్రవరి 27 : గచ్చిబౌలి రాడిసన్ హోటల్ డ్రగ్స్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో టాలీవుడ్ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి పేరు తెరపైకి వచ్చింది. ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లో గచ్చిబౌలి పోలీసులు డైరెక్టర్ క్రిష్ పేరును చేర్చారు. క్రిష్ పేరు తెరపైకి రావడంతో మరోసారి టాలీవుడ్ ఇండస్ట్రీలో డ్రగ్స్ కలకలం మొదలైంది. మరికొందరు సినీ సెలబ్రిటీల పాత్రపైనా పోలీసులు ఆరా తీస్తున్నారు. డ్రగ్స్ పెడ్లర్ అబ్బాస్ స్టేట్‌మెంట్‌లో క్రిష్ పేరు ప్రస్తావించినట్లు పోలీసులు పేర్కొన్నారు. పార్టీ జరిగే సమయంలో వివేకానందతో పాటు.. రాడిసన్ హోటల్‌లో డైరెక్టర్ క్రిష్ ఉన్నట్లు తెలిపారు. గజ్జెల వివేక్ నిర్వహించిన పలు పార్టీలకు క్రిష్ హాజరైనట్లు పోలీసులు గుర్తించారు. దీంతో ఈ కేసులో ఆయన పేరును కూడా చేర్చారు. అయితే, ఆయన డ్రగ్స్ తీసుకున్నారా లేదా అనేది తెలియాల్సి ఉంది. హైదరాబాద్‌లోని స్టార్ హోటల్‌లో డ్రగ్స్‌తో పార్టీలు చేసుకుంటున్న రాజకీయ, వ్యాపార, సినీ పరిశ్రమతో సంబంధమున్న ముఠాను ఎస్‌వోటీ పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. సైబరాబాద్ కమిషనరేట్‌లో సీపీ అవినాశ్ మహంతి వెల్లడించిన వివరాల ప్రకారం.. గచ్చిబౌలిలోని ర్యాడిసన్ బ్లూ హోటల్‌లో కొకైన్‌తో డ్రగ్ పార్టీ జరుగుతున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు హోటల్‌పై దాడిచేశారు. అప్పటికే ముఠా పరారు కావడంతో పార్టీ నిర్వాహకుడైన మంజీర గ్రూప్ ఆఫ్ కంపెనీస్ డైరెక్టర్ గజ్జల వివేకానంద ఇంటికి వెళ్లి సోదాలు చేశారు. అక్కడాయనకు పరీక్షలు నిర్వహించగా డ్రగ్స్ వాడినట్టు మిగతా 3లో..

## తెలంగాణలో మూడు చోట్ల
# ఫార్మా విలేజెస్

- దావోస్ పర్యటనతో 40వేల కోట్ల పెట్టబడు వచ్చాయి
- ఫార్మా కంపెనీలకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండ
- బయో ఏషియా సదస్సు ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్



హైదరాబాద్,ఫిబ్రవరి 27 : తెలంగాణలో మూడు చోట్ల ఫార్మా విలేజెస్ ఏర్పాటు చేయబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. హెచ్ఐసీసీలో బయో ఆసియా -2024 సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో మూడు చోట్ల ఫార్మా విలేజెస్ ఏర్పాటు చేయబోతున్నామన్నారు. దావోస్ వేదికగా 40 వేల కోట్ల పెట్టుబడులు తెలంగాణకు తీసుకొచ్చామన్నారు. జినోమ్ వ్యాలీ ఫేజ్-2ను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. మీ కలలను సాకారం చేసేందుకు అన్ని విధాలుగా సహకరిస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌ను లైఫ్ సైన్సెస్‌కు రాజధానిగా మారుస్తామన్నారు. ఫార్మా ఉత్పత్తుల్లో 1/3 హైదరాబాద్ నుంచే వస్తున్నాయన్నారు. ఫార్మా రంగానికి హైదరాబాద్ ప్రపంచ వేదికగా ఉందని.. ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని రేవంత్ తెలిపారు. ఫార్మా విలేజ్‌లకు రూపకల్పన చేశామన్నారు. కరోనా ఎన్నో ఇబ్బందులను సృష్టించిందన్నారు. ఆ సమయంలో హైదరాబాద్‌లో ఉత్పత్తి అయిన కరోనా టీకాలు ప్రపంచ వ్యాప్తంగా సరాఫరా అయ్యాయన్నారు. ఫార్మా రంగానికి చెందిన ప్రతినిధులతో ఇటీవలే సమావేశమయ్యానన్నారు. ఎలాంటి మిగతా 3లో..

## రుణమాఫీపై బహిరంగ
# చర్చకు రావాలి



- రూ.34 వేల కోట్ల రుణమాఫీ ఎలా చేస్తారు
- విజయసంకల్ప యాత్రలో ఈటెల రాజేందర్

మెదక్,ఫిబ్రవరి27 : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రూ.34 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని అసెంబ్లీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని ఎలా సాధ్యమని మాజీ మంత్రి ఈటల రాజేందర్ ప్రశ్నించారు. ఈ విషయంపై సీఎం రేవంత్ బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. మంగళవారం నాడు బీజేపీ విజయ సంకల్ప యాత్ర మెదక్ చేరుకున్నది. ఈ యాత్రలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ... మహిళలకు ఫ్రీగా బస్సు ప్రయాణం జరగాల్సిందే... కానీ ఆటో డ్రైవర్లకు రేవంత్ ప్రభుత్వం ఇస్తామన్న రూ.12 వేల సాయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదలకు వైద్యం అందించాలనే లక్ష్యంతో మోదీ సర్కార్ ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా రూ.10 లక్షలు ఇస్తుందని వినియోగించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే కేసీఆర్‌కు పట్టిన మిగతా 2లో..

## బండి ప్రజాహిత యాత్రలో ఉద్రిక్తత

- బిజెపి యాత్రను అడ్డుకున్న కాంగ్రెస్
- ఇరు పార్టీల మధ్య పరస్పర ఘర్షణ

2లో..

## తెలంగాణలో ఎండిపోతున్న పంటలు కాపాడాలి

- కర్నాటకతో మాట్లాడి నీటిని విడుదల చేయించాలి
- మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సూచన

వివరాలు 2లో..

## ఎల్ఆర్ఎస్ ఉచితంగా అమలు చేయాలి

- లేదంటే ప్రజలకు క్షమాపణలు చెప్పాలి: హరీష్
- 'హామీలపై మాట మార్చడం కాంగ్రెస్‌కు అలవాటు

వివరాలు 2లో..

## ప్రజానాడి




# తెలంగాణలో నేటినుంచి ఇంటర్ పరీక్షలు

- భారీగా ఏర్పాట్లు చేసిన బోర్డు అధికారులు
- నిముషం నిబంధన ఖచ్చితంగా అమలు
- సెంటర్ల వద్ద 144 సెక్షన్



హైదరాబాద్,ఫిబ్రవరి 27 : నేటనుంచి ఇంటర్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు బోర్డు అధికారులు తెలిపారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. నిముషం నిబందన ఖచ్చితంగా అమలు చేస్తారు. మార్చి 19 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను ఇంటరోబోర్డు ఇప్పటికే అందుబాటులో ఉంచినసంగతి తెలిసిందే. వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపింది. ఆయా తేదీల్లో ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 1,521 సెంటర్లను అధికారులు ఏర్పాటు చేశారు. వీటిలో 880 సెంటర్లను ప్రైవేట్ కాలేజీల్లో, 407 సెంటర్లను ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో, మరో 234 సెంటర్లను గురుకులాల్లో ఏర్పాటు చేశారు. ఇక పరీక్షల కోసం 27,900 మంది ఇన్విజిలేటర్లు,విధులు నిర్వర్తించ నున్నట్లు ఇంటర్ బోర్డు తెలిపింది. అన్ని జిల్లా ల్లోనూ అవసరాలకు తగ్గట్టుగా ప్రభుత్వ పాఠశాలల టీచర్లు, సిబ్బందిని పరీక్షల విధుల్లోకి తీసుకొంటున్నట్టు వివరించారు. కలెక్టర్లు, పోలీసు అధికారులు పరీక్షాకేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారు. చీఫ్ సూపరింటెండెంట్లు-1, 521 మంది; ఫ్లయింగ్ స్కాడ్-75 మంది; సిట్టింగ్ స్కాడ్ - 200 మంది విధులు నిర్వహించనున్నారు. ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు మొత్తం 9,80,978 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. వీరిలో 4,78,718 మంది విద్యార్థులు పరీక్షలు రాయనుండగా.. ద్వితీయ సంవత్సరం నుంచి 5,02,260 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. సెకండియర్ పరీక్షలకు హాజరయ్యే వారిలో 58,071 మంది ప్రైవేట్ విద్యార్థులున్నారు. ఇంటర్ వార్షిక పరీక్షలకు నిమిషం ఆలస్య మైనా అనుమతించబోమని అధికారులు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడికి లోనుకాకుండా పరీక్షలు రాయాలని ఇంటర్ బోర్డ్ కార్యదర్శి శృతి ఓజా సూచించారు. పరీక్షల నేపథ్యంలో ఆమె సోమవారం మిగతా 3లో..

## త్వరలోనే
# మెగా డిఎస్సీ

- భారీ స్థాయిలో ఉద్యోగాలు భర్తీ చేస్తాం
- తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వచ్చింది
- పార్లమెంట్ ఎన్నికల్లోనూ సత్తా చాటాలి
- రాజీవ్ ఆరోగ్య శ్రీ రూ.10 లక్షలకు పెంచాం
- చేవెళ్ల సభలో సీఎం రేవంత్ రెడ్డి



# బిజెపి నేత ప్రభాకర్‌కు షాక్

### లీగల్ నోటీస్ పంపిన దీపాదాస్ మున్షీ



హైదరాబాద్,ఫిబ్రవరి 27 : బీజేపీ నేత ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్‌కు కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ షాక్ ఇచ్చారు. ప్రభాకర్‌కు ఆమె లీగల్ నోటీసులు పంపారు. ఇటీవల ఎన్‌వీఎస్ ప్రభాకర్ కాంగ్రెస్ నేతల నుంచి బెంజ్‌కారు లబ్ధి పొందినట్లు ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆమె ఎలాంటి ఆధారాలు లేకుండా నిరాధార ఆరోపణలు చేశారని ఆరోపించారు. ఆరోపణలపై రెండురోజుల్లో ఆధారాలు చూపించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రూ.10కోట్లకు పరువు నష్టం దావా చేయనున్నట్లు దీపాదాస్ మున్షీ హెచ్చరించారు. తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా ఉన్న మాణిక్‌రావు ఠాక్రే స్థానంలో దీపాదాస్ మున్షీని డిసెంబర్‌లో కాంగ్రెస్ నాయకత్వం నియమించింది. అయితే, త్వరలో పార్లమెంట్ ఎన్నికలు జరుగనున్న విషయం తెలిసిందే. ఎంపీ టికెట్ ఆశావాహుల్లో ఒకరు దీపాదాస్ మున్షీకి బెంజ్ కార్‌ను బహూకరించినట్లు ఆరోపించారు. దీపాదాస్‌కు బెంజ్ కారు కొనివ్వడంపై తనవద్ద పక్కా సాక్ష్యాధారాలు ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. ఎంపీ టికెట్ కోసం ఆమె ఎవరు కారును గిఫ్ట్‌గా ఇచ్చారన్నది మాత్రం ఆయన వెల్లడించలేదు. దీపాదాస్ మున్షీపై తాను చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నానని ఆయన ఇప్పటికే స్పష్టం చేశారు. దీపాదాస్ మున్షీ, ఆమెకు గిఫ్ట్ ఇచ్చిన నేతలు స్పందిస్తేనే తాను సమాధానం చెబుతానని, ఆధారాలు చూపిస్తానన్నారు. ఈ క్రమంలోనే తనపై చేసిన ఆరోపణలపై దీపాదాస్ మున్షీ బీజేపీ నేతకు లీగల్ నోటీసులు పంపారు.

# మేడారం గ్రామంలో విషాదం

### అనారోగ్యంతో పూజారి సిద్ధబోయిన దశరథం మృతి



ములుగు,ఫిబ్రవరి27 :జిల్లాలోని మేడారం సమ్మక్క, సారలమ్మ తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. సమ్మక్క తల్లి పూజారి సిద్ధబోయిన దశరథం అనారోగ్య కారణాలతో మంగళవారం తుదిశ్వాస విడిచారు. కొద్ది రోజుల క్రితం దశరథం అన్న సిద్ధబోయిన లక్ష్మణరావు సైతం అనారోగ్య కారణాలతో మరణించారు. స్వల్ప వ్యవధిలోనే అన్నదమ్ముల మరణంతో మేడారం గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. కాగా, దశరథం మృతిపట్ల పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క సంతాపం తెలిపారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు. స్వల్ప వ్యవధిలోనే సోదరులిద్దరు మృతి చెందడం బాధాకరమన్నారు.

# సామాన్య మహిళలా అక్షతా మూర్తి

### భద్రత లేకుండా బెంగుళూరులో పర్యటన

లండన్,ఫిబ్రవరి27 : ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి కుటుంబం బెంగళూరు వీధుల్లో పర్యటించింది. ఆయన తన సతీమణి సుధామూర్తి, కుమార్తె, యూకే ప్రథమ మహిళ అక్షతా మూర్తి, మనవరాళ్లతో కలిసి రాఘవేంద్ర మఠ్‌కు వెళ్లారు. సామాన్య ప్రజల వలే రోడ్డుపై దుకాణాల వెంట తిరుగుతూ మార్కెట్లోకి కొత్తగా వచ్చిన పుస్తకాలను పరిశీలించారు. ఆ సమయంలో వారి దగ్గర్లో ఎలాంటి భద్రతా లేకపోవడం గమనార్హం. ఇప్పుడు దీనికి సంబంధించిన దృశ్యాలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. బ్రిటన్ ప్రధాని రుషి సునాక్ భార్య అక్షతా మూర్తి అన్న సంగతి తెలిసందే. ఆమె కూడా సామాన్యురాలిలా తిరుగాడారు. ఈ వీడియో సరిగ్గా ఎప్పుడు తీశారో స్పష్టత లేనప్పటికీ.. వారి నిరాడంబరతకు మరోసారి ప్రశంసలు కురుస్తున్నాయి. ఇటీవల ఇలాంటి దృశ్యమే ఒకటి వెలుగులోకి వచ్చింది. బెంగళూరులోని ఒక పాపులర్ ప్లేస్‌లో ఐస్‌క్రీమ్‌ను ఆస్వాదిస్తూ ఈ తండ్రీకుమార్తె కనిపించారు. నవ్వుతూ ఫొటోలకు పోజులిచ్చారు. అలాగే ఇటీవల అక్షత ఒక పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. యాన్ అన్‌కామన్ లవ్: ది ఎర్లీ లైఫ్ ఆఫ్ సుధా అండ్ నారాయణ మూర్తి' పేరిట చిత్రా బెనర్జీ అనే రచయిత ఆ పుస్తకాన్ని రచించారు. గత ఏడాది జరిగిన జీ20 శిఖరాగ్రసదస్సులో భాగంగా తన భర్త, యూకే పీఎం రిషి సునాక్‌తో కలిసి అక్షత మనదేశంలో పర్యటించిన సంగతి తెలిసిందే.

# ఎల్ఆర్ఎస్ ఉచితంగా అమలు చేయాలి

### లేదంటే ప్రజలకు క్షమాపణలు చెప్పాలి: హరీష్



హైదరాబాద్,ఫిబ్రవరి 27 : కాంగ్రెస్ నేతలకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకంను ఉచితంగా అమలు చేయాలని, లేదంటే మోసపూరిత హామీ ఇచ్చినందుకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో హరీష్ రావు ఎక్స్(ట్విటర్) వేదికగా స్పందించారు. 'హామీల అమలుపై మాట మార్చడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారింది. అధికారంలోకి రాగానే, ఎల్ఆర్ఎస్‌ను రద్దు చేస్తామని, ఉచితంగా క్రమబద్ధీకరణ చేస్తామని చెప్పి ఇప్పుడు మాట తప్పి.. ఫీజు వసూలు చేసేందుకు సిద్ధమైంది. నో ఎల్ఆర్ఎస్ – నో బీఆర్ఎస్ అంటూ గతంలో ప్రజలను రెచ్చగొట్టి.. ఇప్పుడు ఫీజు వసూలు చేస్తామనడం కాంగ్రెస్ నేతల మోసపూరిత మాటలకు నిదర్శనం. కాంగ్రెస్ నేతలకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా, గతంలో మేం చేసిన ప్రకటనలకు అనుగుణంగా ఎల్ఆర్ఎస్‌ను ఎలాంటి ఫీజులు లేకుండా అమలు చేయాలి'అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ నుంచి ఎలాంటి లీగల్ నోటీసులు రాలేదు

### వస్తే తగు విధంగా స్పందిస్తానన్న ప్రభాకర్

హైదరాబాద్,ఫిబ్రవరి27 : తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ దీపాదాస్ మున్ని నుంచి తనకు ఎలాంటి లీగల్ నోటీసులు రాలేదని మాజీ బీజేపీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... తనకు ఎలాంటి నోటీసులు అందలేదన్నారు. నోటీసులు అందితే న్యాయవాదులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామన్నారు. లీగల్ సెల్ నిర్ణయం మేరకు ముందుకు వెళ్తామన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఒకటే అని ఆరోపణలు చేస్తున్నారని.. వాటికి నిజాలు చూపెట్టాలన్నారు. బీజేపీ పరువును కించపరిచేలా కాంగ్రెస్ ఆరోపణలు చేస్తోందని మండిపడ్డారు. బీజేపీ లీగల్ సెల్ రంగంలోకి దిగబోతోందన్నారు. తెలంగాణలో రెవెన్యూ, ఇరిగేషన్, ఐటి పరిశ్రమ శాఖలో అక్రమాలు జరిగాయని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరోపించిందన్నారు. ఇరిగేషన్ శాఖ, పురపాలక శాఖలో అక్రమాలు బయటకు వచ్చినా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ఎందుకు చేపట్టడం లేదని ప్రశ్నించారు. తెలంగాణలో అవినీతి యదేచ్ఛగా నడుస్తోందని ఆరోపించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర ఇంచార్జ్‌లు మానిక్ రావ్ ఠాక్రే, మాణిక్యం ఠాగూర్‌పై అనేక అవినీతి ఆరోపణలు చేశారన్నారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఒక్కరోజు కూడా వారిపై చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. కాంగ్రెస్‌లో సూట్‌కేసులు , బ్రీఫ్ కేసులు నడుస్తున్నాయని ఎన్వీఎస్ఎన్ ప్రభాకర్ వ్యాఖ్యలు చేశారు.

# జిల్లా వ్యాప్తంగా 56 పరీక్షా కేంద్రాలు

- ఒక్క నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ
- కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్ల మూసివేత



కరీంనగర్,ఫిబ్రవరి27 : జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈనెల 28న ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలతో ప్రారంభమై మార్చి 16వరకు జరిగే పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144వ సెక్షన్‌ను అమలు చేయడంతోపాటు సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను పరీక్ష ముగిసే వరకు మూసివేస్తారు. ఎలాంటి పొరపాట్లు, కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా 10 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఇందులో ఒక డీఈసీ స్క్వాడ్, ఒక హెచ్‌పీసీ స్క్వాడ్, మూడు ఫ్లయింగ్ స్క్వాడ్, నాలుగు సిట్టింగ్ స్క్వాడ్, పోలీసు, రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌ల నుంచి ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేశారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్, మోడల్, సోషల్ వెల్ఫేర్, మైనార్టీ, ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న 33,549 మంది ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ విద్యార్థులు పరీక్షలు రాసేందుకు 56 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. 16,590 మంది ఫస్ట్ ఇయర్ పరీక్షలు రాస్తుండగా 16,959 మంది విద్యార్థులకు సెకండ్ ఇయర్ పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు 56 మందిని చీఫ్ సూపరింటెండెంట్లను, 56 మంది డిపార్టుమెంట్ అధికారులను నియమించారు. ఉదయం 8.15 నుంచి పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులను అనుమతిస్తారు.. ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా లోనికి అనుమతించరు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారు. ఇద్దరు ప్రిన్సిపాల్స్, ఒక జూనియర్ లెక్చరర్, ఒక హెచ్‌పీసీ మెంబర్ సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ పరీక్షలను నిరంతరం పర్యవేక్షిస్తుంది. ఇన్విజిలేటర్లుగా జూనియర్ కళాశాలల లెక్చరర్లతోపాటుగా 170 మంది జిల్లా విద్యాశాఖ నుంచి ఉపాధ్యాయులను నియమించారు. జిల్లా కేంద్రంలో 35 పరీక్షా కేంద్రాలు,, ఇతర ప్రాంతాల్లో 21 కేంద్రాలను ఏర్పాటు చేశారు. గత ఏడాది కంటే ఈసారి జరిగే ఇంటర్మీయట్ పరీక్షలకు దాదాపు రెండు వేల మంది విద్యార్థులు పెరిగారు.ఏడు పరీక్షా కేంద్రాలను కొత్తగా ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పరీక్షా కేంద్రాలకు వెళ్లే విద్యార్థుల కోసం ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించింది. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నారు. పరీక్షా సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని డిఇవో జగన్‌మోహన్ తెలిపారు కలెక్టర్ ఆదేశాల మేరకు పోలీసు, రెవెన్యూ, విద్యా శాఖ, ఎన్‌పీడీసీఎల్, ఆరోగ్యశాఖ, ఆర్టీసీ అధికారుల సమన్వయంతో పరీక్షలు సజావుగా జరిగేందుకు, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం జరుగకుండా అన్ని ఏర్పాట్లు చేశాం. టెలి మానస్ అనే కార్యక్రమం ద్వారా బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ సైకాలజిస్టులను ఏర్పాటు చేసింది. విద్యార్థులు టోల్‌ఫ్రీ నంబర్లు 14416, 1800-914416కు ఫోన్ చేస్తే సలహాలు, సూచనలు ఇస్తారు. హాల్ టికెట్లలో ఏమైనా తప్పులుంటే డీఐఈవో కార్యాలయంలో సంప్రదించాలి.డౌన్‌లోడ్ చేసుకున్న హాల్‌టికెట్‌పై కళాశాల ప్రిన్సిపాల్ సంతకం, గెజిటెడ్ సంతకం చేయించాల్సిన అవసరం లేదు. హాల్‌టికెట్లలో పరీక్షా కేంద్రా చిరునామా సరిగా ఉందో లేదో చూసుకోవాలి. విద్యార్థులు గంట ముందు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి. ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా పరీక్షకు అనుమతించరు.

# బండి ప్రజాహితయాత్రలో ఉద్రిక్తత

- బిజెపి యాత్రను అడ్డుకున్న కాంగ్రెస్
- ఇరు పార్టీల మధ్య పరస్పర ఘర్షణ
- పోలీసుల రాకతో చల్లారిన వాతావరణం



సిద్దిపేట,ఫిబ్రవరి27 : బీజేపీ నేత బండి సంజయ్ చేపట్టిన ప్రజాహిత యాత్రలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ప్రజాహిత యాత్ర సిద్దిపేట చేరుకోగా.. అక్కడ కాంగ్రెస్ శ్రేణులకు, బీజేపీ శ్రేణులకు మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ప్రజాహిత యాత్రపై కాంగ్రెస్ శ్రేణులు దాడికి యత్నించారు. ప్రజాహిత యాత్రను అడ్డుకుంటామంటూ కాంగ్రెస్ శ్రేణులు వచ్చారు. దీంతో అలర్ట్ అయిన పోలీసులు.. భారీగా మోహరించారు. కాంగ్రెస్ నాయకులు ప్రజాహిత యాత్ర క్యాంపు వైపు రాకుండా నిలువరించారు. బీజేపీ నేతలను సైతం ప్రజాహిత యాత్రకు వెళ్లకుండా అడ్డుకుంటున్నారు పోలీసులు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎక్కడికక్కడ చెక్ పోస్టులు పెట్టి బీజేపీ నేతలు వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. బీజేపీ రాష్ట్ర నాయకులు, హుస్నాబాద్ బీజేపీ అభ్యర్థి బొమ్మ శ్రీరాం చక్రవర్తిని ప్రజాహిత యాత్ర క్యాంపునకు వెళ్లకుండా నిలువరించారు. తమ పార్టీ నాయకుడిని తాము కలిసేందుకు వెళుతుంటే.. అడ్డుకోవడమేంటని పోలీసుల తీరుపై బొమ్మ శ్రీరాం ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ నేతలను కూడా ప్రజాహిత క్యాంపువైపు వెళ్లనిచ్చేది లేదని పోలీసులు తేల్చి చెప్పారు. ప్రజాహిత యాత్రపై దాడి చేయాలని చూస్తున్న కాంగ్రెస్ శ్రేణులపై బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాహిత యాత్రను అడ్డుకోవాలని చూస్తే ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. మరోవైపు ప్రజాహిత యాత్రకు అడ్డంకులు సృష్టిస్తున్నారని తెలియడంతో అప్రమత్తమైన బీజేపీ శ్రేణులు.. బండి సంజయ్‌కు మద్దతుగా యాత్ర వద్దకు భారీగా తరలివస్తున్నారు. ఇదిలాఉంటే.. హుస్నాబాద్ నియోజకవర్గం బొమ్మెనపల్లి నుండి రెండోరోజు ప్రజాహిత యాత్రకు బండి సంజయ్ సిద్ధమయ్యారు. దీంతో హుస్నాబాద్ నియోజకవర్గంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. దీంతో నియోజకవర్గ వ్యాప్తంగా ఉద్రిక్తత కొనసాగుతోంది. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి నుంచి రెండోరోజు ప్రజాహిత యాత్ర ద్వారా హుస్నాబాద్ మండలం మహ్మదాపూర్ కు ఇవాళ బండి సంజయ్ చేరుకోనున్నారు. యాత్రను అడ్డుకునేందుకు పట్టణ శివారులో కాంగ్రెస్ కార్యకర్తలు, ఇదే సమయంలో బండికి స్వాగతం పలకడానికి బీజేపీ శ్రేణులు అక్కడికి భారీగా చేరుకున్నాయి. డౌన్ డౌన్... ఖబడ్దార్ అంటూ కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తల ప్రతి నినాదాలతో ఆ ప్రాంతమంతా ఉద్రిక్తంగా మారింది. దీంతో పోలీసులు భారీగా మోహరించారు. ప్రజాహిత యాత్ర క్యాంపు వైపునకుకాంగ్రెస్‌కార్యకర్తలు రాకుండా, బీజేపీ కార్య కర్తలను,పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మ శ్రీరాం చక్రవర్తిని కూడా ప్రజాహిత యాత్రకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామ శివారులో.. హుస్నాబాద్ మండలం రాములపల్లిలో కాంగ్రెస్ కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ నేతలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. మంత్రి పొన్నంపై బండి వివాదాస్పద కామెంట్స్ చేశారని హస్తం నేతలు హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. రోవైపు భారీ బం దోబస్తు మధ్య బొమ్మనపల్లి నుంచి ప్రజాహిత యాత్ర ప్రారంభమైంది. శాంతియుతంగా చేస్తున్న యాత్రను అడ్డుకోవద్దని కాంగ్రెస్? నేతలకు బండి సంజయ్ సూచించారు. తాను ఎవరినీ కించపరిచేలా మాట్లా డలేదని స్పష్టం చేశారు. తాను తప్పుగా మాట్లాడినట్లు భావిస్తే కేసు పెట్టి లీగల్ గా చర్యలు తీసుకోవాలని సంజయ్ సూచించారు. ప్రజాహిత యాత్రను అడ్డుకోవాలని చూస్తే ఖబడ్దార్ అంటూ కాంగ్రెస్? నేతలను బండి హెచ్చరించారు. బీజేపీ కార్యకర్తలను యాత్రకు అనుమతించాలని పోలీసులను బండి సంజయ్ కోరారు. లేకుంటే తానే కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ మంత్రి పొన్నం ప్రభాకర్ పై వ్యక్తిగత విమర్శలు చేసిన బీజేపీ నేత, ఎంపీ బండి సంజయ్‌ను భీమదేవర పల్లి మండలంలో తిరుగనివ్వబోమని మండల కాంగ్రెస్ నేతలు స్పష్టం చేశారు. హను మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో ప్రజాహిత పాదయాత్రకు ఏర్పాటు చేసిన బీజేపీ ఫ్లెక్సీలను చించివేసి, ఆ ఫ్లెక్సీలపై 'కాదు కాదు.. వీడు సన్నాసే' అని రాసి నిరసన తెలియజేశారు. కాగా ఇవాళ సాయంత్రం భీమదేవరపల్లి మండలం మల్లారం గ్రామానికి ఎంపీ సంజయ్ పాదయాత్ర చేరుకోనున్న నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి.


# ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటాం

### ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల,ఫిబ్రవరి27 : ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ కూడా పటిష్టంగా ఉండాలి. అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన పొరపాట్లను అంచనా వేసుకొని ముందుకు వెళ్దామని, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం వేములవాడ నియోజకవర్గస్థాయి కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, నాయకులతో నిర్వహించిన సమావేశంలో బోయినపల్లి వినోద్ కుమార్‌తో కలిసి పాల్గొన్నారు.అనంతరం దేశపతి మాట్లాడుతూ..ప్రజలు బీఆర్ఎస్‌ను వద్దనుకోలేదు. 39 సీట్లతో చరిత్రలో ఇంత పెద్ద బలమైన ప్రతిపక్షం ఎప్పుడు కూడా లేదన్నారు. ప్రజలు బీఆర్ఎస్ పార్టీని సజీవంగా ఉంచి ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని కోరుకుంటున్నారని తెలిపారు. ప్రజలు ఇచ్చిన అవకాశంతో..మరింత ఉత్సాహంతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ.. బండి సంజయ్ గెలుపొంది వేములవాడ నియోజకవర్గానికి ఏమీ ఒరగబెట్టేది లేదన్నారు. ప్రతి కార్యకర్త వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి వినోద్ కుమార్‌ను గెలిపించుకుందామన్నారు. నియోజకవర్గంలో ప్రతి కార్యకర్తకు ఎల్లప్పుడు అందుబాటులోఉండి అండగా నిలుస్తానని హామీనిచ్చారు.

# యూనిఫాం సివిల్ కోడ్‌ను వ్యతిరేకిస్తున్నాం

### ఏఐఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ



హైదరాబాద్,ఫిబ్రవరి27 : ఆల్ ఇండియా మజ్లిస్-ఏ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఏఐఎంఐఎం) అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ ఓ ఇంటర్వ్యూలో పాల్గొని ప్రసంగించారు. పలు విషయాలను పంచుకున్నారు. బాబ్రీ మసీదు నుంచి రామమందిరం వరకు.. దేశ విభజన నుంచి ప్రస్తుత రాజకీయాల వరకు తన మనోగతాన్ని వివరించారు. పాకిస్తాన్‌తో సంబంధాల గురించి కూడా మాట్లాడారు. పొరుగువారితో మంచి సంబంధాలు ఉండా లంటూ వ్యాఖ్యానించారు. అప్పట్లోనే జిన్నా రెం డు- దేశాల సిద్ధాంతాన్ని తిరస్కరించా మన్నా రు. అంతేకాకుండా యూనిఫాం సివిల్ కోడ్‌ను వ్యతిరేకిస్తున్నామంటూ అసదుద్దీన్ ఓవైసీ చెప్పారు.

# రాముడిని అవమానిస్తే ఊరుకుంటామా ?

- మంత్రి పొన్నం తీరుపై మండిపడ్డ బండి సంజయ్



సిద్దిపేట,ఫిబ్రవరి27 : తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల వేడి కనిపిస్తోంది. ప్రధాన పార్టీలైనా బీజేపీ, కాంగ్రెస్ పోటాపోటీగా విమర్శలు గుప్పించుకుంటున్నాయి. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్ మధ్య సవాల్, ప్రతి సవాల్‌గా రాబోయే లోక్‌సభ ఎన్నికలు నిలుస్తున్నాయి. వచ్చే ఎన్నికల్లో కరీంనగర్‌లో ఎంపీ స్థానాన్ని కాంగ్రెస్ సునాయాసంగా గెలుస్తుందని, తానే దగ్గరుండి గెలిపిస్తానని మంత్రి పొన్నం అన్నారు. బండి సంజయ్‌ను ఓడగొడతానని పొన్నం సవాల్ విసిరారు. బండి సంజయ్ పొన్నంకు ప్రతి సవాల్ విసిరారు. ఈసారి కూడా తానే గెలుస్తానని, తాను గెలుస్తే మంత్రి పొన్నం ప్రభాకర్ రాజీనామాకు సిద్ధమా అని బండి సంజయ్ ప్రతి సవాల్ విసిరారు. నా విశ్వాసాలతో రాముడు పేరిట పార్లమెంట్ ఎన్నికల్లో నిలబడతా, నువ్వు నీ వాదనతో నీ అభ్యర్థిని నిలబెట్టు. నేను ఎంపీ ఎన్నికల్లో ఓడితే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటా.. మళ్లీ రాముడు, హిందూ ధర్మం గురించి మాట్లాడా. ఒకవేల నువ్వు ఓడితే రాజకీయాల నుంచి తప్పుకుంటావా.? నేనేక్కడ తప్పు మాట్లాడలేదు. వాల్లది వాల్లు.. వాళ్ల అమ్మని అవమానించుకుంటున్నారు. వాళ్ల అమ్మకి పాదాభివందనం కూడా చేస్తాం. ఆపితే ఆగే వాళ్లం కాదు.. ఉరుకునే వాళ్లం కాదు. నేను నా వ్యాఖ్యలకు వందశాతం కట్టుబడి ఉన్నా అని బండి సంజయ్ అన్నారు. తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 17కు 17 స్థానాలు గెలవడం ఖాయం. దేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ హవా కొనసాగుతున్నది. కరీంనగర్ అభివృద్ధిపై ఎలాంటి చర్చకైనా సిద్ధం. మా ప్రభుత్వం 27 మంది బీసీలను మంత్రులను చేసింది. రేషన్ బియ్యం కూడా నేరుగా లబ్దిదారులకు ఇచ్చే విధానాన్ని తీసుకురావాలని మోదీని కోరారు. ప్రజాహిత యాత్ర ఎవరికి వ్యతిరేకం కాదు. రాముడు, తల్లి అంశాలపై కాంగ్రెస్‌ది అనవసర రాద్ధాంతం. బీఆర్ఎస్ ఇదే విధానం అవలంభించి ప్రజావ్యతిరేకతను మూటకట్టుకుంది. ఈ యాత్రలో కేంద్ర ప్రభుత్వం పథకాలను వివరిస్తున్నాం అని బండి సంజయ్ పేర్కొన్నారు.

# తెలంగాణలో ఎండిపోతున్న పంటలు కాపాడాలి

- కర్నాటకతో మాట్లాడి నీటిని విడుదల చేయించాలి
- మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచన



నల్లగొండ,ఫిబ్రవరి27 : గత పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలోనే ఆల్‌టైమ్ అత్యధికంగా ధాన్యం పండించిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని.. ప్రస్తుతం దురదృష్టవశాత్తు వర్షాలు లేవని.. తీవ్ర వర్షాభావ పరిస్థితులు వచ్చాయని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. నల్గొండలోని నివాసంలో ఆయన మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగర్ కింద, ఏఎంఆర్‌పీ, ఆయకట్టు కింద క్రాఫ్ హాలీడేలు ప్రకటించారని.. కొందరు అన్నదాతలు బోర్లు, బావుల కింద పంటలు సాగు చేస్తున్నారన్నారు. భూగర్భ జలాలు అడుగంటాయని.. బావులు ఎండిపోయాయన్నారు. పొట్ట దశలో ఉన్న పంటలు అన్ని ఎండిపోతున్నాయన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని.. తెలంగాణ కాంగ్రెస్ అక్కడి ప్రభు త్వంతో మాట్లాడి వెంటనే 15 టీఎంసీలు నీటిని తరలించి.. ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలని కోరుతున్నానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కర్ణాటకతో మాట్లాడాలని.. పంటలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. మార్చి తర్వాత తెలంగాణలో మంచినీటి ఎద్దడి వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలు ప్రజల బాధలను ముందుగానే అర్థం చేసుకొని ఆ దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం నడుం బిగించి వెంటనే సాగు నీటిని విడుదల చేయాలన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులుగా ఎవరిని నిలబెట్టినా సహకారం అందిస్తానన్నారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమేనని.. సమన్వయంతోనే పని చేస్తేనే ఫలితాలు వస్తాయన్నారు. అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని అభ్యర్థులను పార్టీ నిర్ణయిస్తుందని.. ఎవరు గెలిచే అవకాశం ఉంటే వారికే టికెట్లు ఇస్తారన్నారు.

## రాడిసన్ డ్రగ్స్ కేసులో కీలక పరిణామం

తేలడంతో అదుపులోకి తీసుకున్నారు. ఆయన ఇచ్చిన సమాచారంతో సయ్యద్ అబ్బాస్ అలీ జెఫ్రీ, నిర్భయ్, కేదార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న మరో ఆరుగురి కోసం వేట ప్రారంభించారు. నిందితుల నుంచి కొకైన్ వాడిన కవర్లు, డ్రగ్స్‌కు ఉపయోగించిన పేపర్లు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వివేకానంద బీజేపీ నేత కొడుకు కాగా, కేదార్ అలియాస్ కేదార్‌నాథ్ పలు కంపెనీల్లో డైరెక్టర్‌గా ఉన్నాడు. సినిమా నిర్మాతగానూ వ్యవహరిస్తున్నట్టు సమాచారం. వీరిద్దరి సెల్‌ఫోన్లను విశ్లేషిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. వారు ముందుగానే ఫోన్లలోని డాటాను డిలీట్ చేశారని, ప్రత్యేక సాఫ్ట్‌వేర్ సాయంతో ఆ సమాచా రాన్ని రిట్రీవ్ చేస్తున్నట్టు తెలిపారు. ఈ కేసులో మొత్తం పది మందిపై పోలీసులు ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసులో ఇప్పటికే పలువుర్ని అరెస్ట్ చేసిన పోలీసులు.. మిగతా వారి కోసం గాలిస్తున్నారు.

## తెలంగాణలో మూడు చోట్ల ఫార్మా విలేజెస్

సమయంలోనైనా సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో పెట్టుబడులు పెడుతున్న ఫార్మా రంగ ప్రతినిధులకు రేవంత్ అభినందనలు తెలిపారు. ప్రతిష్టాత్మక 21వ బయో ఆసియా సదస్సుకు హైదరాబాద్ వేదిక అయిందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. హెచ్‌ఐసీసీలో బయో ఆసియా–2024 సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో తెలంగాణకు 40వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయన్నారు. కొత్త ప్రభుత్వంపై పెట్టుబడిదారులకు ఉన్న నమ్మకానికి ఇది నిదర్శనమన్నారు. పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం అన్ని రకాల ప్రోత్సాహాన్ని అందిస్తామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కొత్త జీవ వైద్య విధానాన్ని అందుబాటులోకి తీసుకోస్తామని చెప్పారు. కేవలం పరిశ్రమల స్థాపనే కాకుండా సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకొని ఉద్యోగాల కల్పన చేసే విధంగా పాలసీ రూపొందిస్తామన్నారు. రాష్ట్రాన్ని నైపుణ్య శిక్షణ కేంద్రంగా మార్చేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రణాళిక సిద్ధం చేశారన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు ఆయా రంగాల్లో నైపుణ్యం సాధించేలా తగిన శిక్షణ ఇచ్చేలా విధానం రూపొందిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. రాష్ట్ర రాజధానిలో 21వ బయో ఆసియా - 2024 సదస్సు మంగళవారం ప్రారంభమైంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సదస్సులో పాల్గొన్నారు. జీవవైవిధ్య, సాంకేతిక రంగాల్లో విప్లవాత్మక మార్పులపై ఇందులో చర్చించనున్నారు. పరిశోధనలు చేస్తున్న అంకుర సంస్థలకు ప్రోత్సాహకాలు, చేయూతపై నిర్ణయాలు తీసుకోనున్నారు.

## తెలంగాణలో నేటినుంచి ఇంటర్ పరీక్షలు

హైదరాబాద్ నాంపల్లిలోని ఇంటర్‌బోర్డు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. అన్నిశాఖలతో సమన్వయం చేసుకుని.. గతానికి భిన్నంగా పరీక్షలు నిర్వహించాలని తాము సంకల్పించినట్టు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, డ్యూయల్‌డెస్క్ బెంచీలు వంటి వసతులు కల్పించామని తెలిపారు. ఇంటర్ వార్షిక పరీక్షలకు నిమిషం ఆలస్యమైనా అనుమతించరు. సెల్‌ఫోన్లపై కఠిన ఆంక్షలు విధించారు. మాల్ ప్రాక్టీస్, కాపీయింగ్‌ను ప్రోత్సహించిన యాజమాన్యాలపై సెక్షన్ -25 ప్రకారం కఠిన చర్యలు తీసుకొంటారు. ప్రతీ పరీక్ష కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమల్లో ఉంటుంది. తెలంగాణలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల హాల్‌టికెట్లు విడుదలయ్యాయి. ఇంటర్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్లు అందుబాటులో ఉంచారు. మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఎస్సెస్సీ లేదా మొదటి ఏడాది హాల్‌టికెట్ నంబరుతో థియరీ పరీక్షల హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. రెండో ఏడాది వారు మొదటి సంవత్సరం లేదా రెండో ఏడాది హాల్‌టికెట్ నంబరుతో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. హాల్‌టికెట్లలో ఫొటోలు, సంతకాలు, ఇతర సవరణలు అవసరమైతే కళాశాల ప్రిన్సిపల్ దృష్టికి తీసుకువెళ్లి, సరిచేయించుకునే వెసులుబాటు ఉంటుంది.

## రుణమాఫీపై బహిరంగ చర్చకు రావాలి

గతే రేవంత్ రెడ్డికి పడుతుందని హెచ్చరించారు.తెలంగాణ వచ్చినప్పుడు తాగుడుతో వచ్చే ఆదాయం రూ.10,700 కోట్లు.. నేడు రూ.45 వేల కోట్ల ఆదాయం వస్తుందని చెప్పారు. మహిళల కోసం వెంటనే బెల్ట్ షాపులు మూసేయాలని కోరారు. మాజీ సీఎం కేసీఆర్ లక్ష రుణమాఫీ చేయకుండా బోల్తా పడ్డారని అన్నారు. సీఎం రేవంత్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో అన్ని డిక్లరేషన్లు ఇచ్చారని ఎలా సాధ్యం అని ప్రశ్నించారు. ప్రజలు గోల్ మాల్ కారని.. కాంగ్రెస్‌ను గోల్ మాల్ చేస్తారని విమర్శించారు.పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఓటేయాలని పిలుపునిచ్చారు. దేశ బార్డర్‌లో మోదీ ప్రభుత్వం వచ్చాక ఆర్మీలు ప్రశాంతంగా ఉంటున్నారని చెప్పారు. బీజేపీ అధికారం లోకి వస్తే మత కల్లోలాలు జరుగుతాయని ప్రతిపక్షాలు అబద్ధపు ప్రచారం చేస్తున్నాయని విరుచుకు పడ్డారు. రాబోయే రోజుల్లో బీజేపీకి ఓటేసి మరోసారి ఆశీర్వదించాలని ఈటల రాజేందర్ కోరారు.

# ప్రభుత్వమంటే రియల్ వ్యాపారం కాదు

- మిషన్ భగీరథపై ఇంతటి విమర్శలా
- ప్రజలకు మంచినీరు అందించే పథకంలో లాభనష్టాలా
- సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ సిద్దిపేట ఎమ్మెల్యే

హైదరాబాద్,ఫిబ్రవరి27 : ప్రభుత్వమంటే రియల్ ఎస్టేట్ వ్యాపారం కాదు. ప్రజా సంక్షేమంలో లాభ నష్టాలు చూసుకోరు. ప్రజల ఆరోగ్యం, మౌలిక సదుపాయాల కోసం పెట్టే ఖర్చులో కూడా లాభం తీయాలనుకునేవారు వ్యాపారులు అవుతారు తప్ప పాలకులు కారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు సీఎం రేవంత్‌రెడ్డిపై ఫైర్ అయ్యారు. సీఎం మిషన్ భగీరథపై మాట్లాడిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మిషన్ భగీరథలో లాభం వెతికేవాడు ముఖ్యమంత్రి కావడం మన దురదృష్ట కరమన్నారు. ప్రజలకు నిరంతరం సురక్షితమైన మంచినీరు అందించాలనే గొప్ప ఉద్దేశ్యంతో కేసీఆర్ ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని తెచ్చింది. దేశంలో ఎవరికీ సాధ్యం కాని విధంగా వంద శాతం ఇండ్లకు నల్లాల ద్వారా సురక్షితమైన మంచినీటిని సరఫరా చేయడం సాధ్యమయింది. ఇది ప్రభు త్వానికి లాభం తెచ్చే పని కాదు కాబట్టి, ఈ మిషన్ భగీరథ దం డుగ అని రేవంత్ రెడ్డి మాట్లాడడం అత్యంత శోచనీయమ న్నారు. మిషన్ భగీరథ కోసం మా ప్రభుత్వం రూ.35 వేల కోట్లు ఖర్చు చేస్తే, దాన్ని రూ.50 వేల కోట్లకు పెంచి చెబుతున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. మిషన్ భగీరథ ద్వారా ఏం లాభం తెచ్చారని, దానికి తెచ్చిన అప్పుకు వడ్డీ ఎలా కడుతారని రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు. ఇంతకన్నా దౌర్భాగ్యమైన, భావ దారిద్ర్యమైన ఆరోపణ ఇంకోటి ఉండదని మండిపడ్డారు. అసలు మిషన్ భగీరథ పథకం ఎందుకు తేవాల్సి వచ్చింది? దాని లక్ష్యం ఏమిటి? అనే విషయాలపై కనీస అవగాహన కూడా ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తికి లేకపోవడం బాధాకరమన్నారు. తెలంగాణ రాకముందు తెలంగాణ రాష్ట్రంలో మంచినీటి సౌకర్యం కలిగిన జనావాసాల సంఖ్య కేవలం 5,672 అయితే, 2023 పూర్తయ్యే నాటికి 23,930 ఆవాస ప్రాంతాలకు మంచినీళ్లు అందుతున్నాయి. 2014కు ముందు కేవలం 30 శాతం ఇండ్లకు మాత్రమే నల్లాల ద్వారా మంచినీటి సౌకర్యం ఉండేది. అది ప్పుడు వంద శాతానికి చేరుకుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం వందకు వందశాతం నల్లాల ద్వారా మంచినీరు ఇచ్చి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడిందని సాక్షాత్తూ కేంద్ర ప్రభుత్వమే పార్లమెంట్ సాక్షిగా వెల్లడిం చిందని గుర్తు చేశారు. మిషన్ భగీరథ పథకాన్ని ప్రజల ఆరోగ్యం కాపాడిన గొప్ప సంజీవనిగా చూడాలి తప్పా అందులో లాభనష్టాలు బేరీజు వేసుకోవడం ఒక ప్రభుత్వాధినేతకు తగదని హితవు పలికారు. ప్రజలు కలలో కూడా ఊహించి ఉండరు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 48 లక్షల ఎకరాలకు నీళ్లు అందించిందని లెక్కలు, ఆధారాలతో సహా చెప్పినా వీరికి అవగాహన కలుగడం లేదన్నారు. రైతులకు



సాగునీరు ఇవ్వడాన్ని, ప్రజలకు మంచినీరు ఇవ్వడాన్ని కూడా లాభనష్టాలతో బేరీజు వేసుకునే ప్రభుత్వం ఒకటి వస్తుందని తెలంగాణ ప్రజలు కలలో కూడా ఊహించి ఉండరన్నారు. ఆసరా పెన్షన్ల ద్వారా కూడా వేల కోట్లు ఖర్చు అవుతుంది. దాని వల్ల లాభం లేదంటారా? అని ప్రశ్నించారు. మీరు ఇచ్చిన హామీలే మీకు ఉరితాళ్లుగా మారబోతున్నాయి. ముందు ఆ హామీల గురించి మాట్లాడాలని హితవు పలికారు. చివరిగా ఒక మాట.. రేవంత్ రెడ్డి ప్రతి సారి నా ఎత్తు గురించి వ్యాఖ్యా నిస్తు న్నారు. ఎవరెత్తు ఎంత అనేది ప్రజలకు అవసరం లేదు. ప్రజల కోసం ఎవరెంత ఆలోచిస్తున్నారో, ఎవరెంత పనిచేస్తున్నారో మాత్రమే వారికి అవసరమన్నారు.

# కెటిఆర్ డిజాస్టర్ రాజకీయ నేత

- కెటిఆర్‌ను సిఎంగా ప్రకటిస్తే 3 సీట్లు మాత్రమే వచ్చేవి
- మేడిగడ్డ కుంగుబాటుపై బాధ్యతారాహిత్య ప్రకటనలు
- రోజా పులుసు రాణి అంటూ బండ్ల గణేశ్ విమర్శలు



హైదరాబాద్,ఫిబ్రవరి27 : కేటీఆర్ రాజకీయ పరంగా డిజాస్టర్ అని కాంగ్రెస్ నేత, సినీ నిర్మాత బండ్ల గణెశిష్ పేర్కొన్నారు. వందల యూ ట్యూబ్ ఛానెల్స్ పెట్టి రేవంత్‌ని తిట్టిస్తున్నారన్నారు. కేటీఆర్ కాల్ చేస్తే ఆ పార్టీ అభ్యర్థులు పారిపోతున్నారన్నారు. మేం ఆరు గ్యారంటీలతో పాటు స్వేచ్ఛ అనే 7వ గ్యారెంటీ ఇచ్చామన్నారు. మీ హయాంలో ముఖ్యమంత్రికి చెప్పు చూపిస్తే ఎన్‌కౌంటర్ చేయించే వాళ్లని.. రాళ్లతో కొట్టి చంపించే వాళ్లన్నారు. కేటీఆర్‌ని ముఖ్యమంత్రిగా ప్రకటిస్తే 3 సీట్లు కూడా రాకపోయేవని బండ్ల గణెశిష్ అన్నారు. ఈ మేరకు బండ్ల గణెశిష్ మంగళవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై రెచ్చిపోయారు. గాంధీ భవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. తండ్రి పేరు అడ్డు పెట్టుకునే కేటీఆర్ రాజకీయాల్లోకి వచ్చారన్నారు. కేసీఆర్ కొడుకుగా తప్ప కేటీఆర్‌కి ఏ గుర్తింపూ లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పోరాట యోధుడని.. బీఆర్ఎస్ పెట్టిన చిత్ర హింసలు, మానసిక క్షోభను అధిగమించి మరీ ముఖ్యమంత్రి అయ్యారని బండ్ల గణెశిష్ పేర్కొన్నారు. కేటీఆర్ చుట్టూ వ్లైః లాగా ఈగో ఉంటుందన్నారు. రేవంత్ సీఎం కావడంతో కేటీఆర్ బాధపడుతున్నాడన్నారు. ఇల్లు కొనుక్కోవడానికి కేటీఆర్ అమెరికా వెళ్లారన్నారు. కేటీఆర్ హయాంలో పని చేసిన ఆఫీసర్ల దగ్గర కోట్లాది రూపాయల నల్లధనం దొరుకుతోందన్నారు.ఏపీ మంత్రి రోజాపైనా బండ్ల గణెశిష్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రోజా డైమండ్ రాణి అని.. రేవంత్ ఫైటర్, జగన్ ఆక్సిడెంట్ సీఎం అని పేర్కొన్నారు. తండ్రి చనిపోతే సీఎం అయిన వ్యక్తులు ఉన్నా రన్నారు. పులుసు వండి పెట్టావ్ కాబట్టి.. పులుసు రాణి మాత్రమే కాకుండా రోజా ఐటం రాణి అని పేర్కొన్నారు.మేడిగడ్డకి వెళ్లి బీఆర్ఎస్ నాయకులు ఏం చేస్తారని ప్రశ్నించారు. మేడిగడ్డను ఎలా నాశనం చేశారో చూసి వస్తారా? అని బండ్ల గణెశిష్ ప్రశ్నించారు. మేడిగడ్డ కూలిపోతే మాదే బాధ్యత అని బీఆర్ఎస్ చెప్పాలన్నారు. పనికిరానప్పుడు తీసేయడం తప్ప ఏంచేస్తారని ప్రశ్నించారు. మూడు పిల్లర్లు ముప్పై పిల్లర్లు కాకుండా కాపాడుతున్నామని బండ్ల గణెశిష్ పేర్కొన్నారు.

## వైకాపా నుంచి ప్రాణహాని ఉంది

- రక్షణ కల్పించాలని రేవంత్ సర్కార్‌కు దస్తగిరి వినతి
- వచ్చే ఎన్నికల్లో పులివెందుల నుంచి పోటీచేస్తానని వెల్లడి
- కేసులో భాగంగా నాంపల్లి కోర్టుకు హాజరు

హైదరాబాద్,ఫిబ్రవరి27 : ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో తాను పులివెందుల నుంచి పోటీ చేస్తానని.. సీఎం జగన్‌ను ఢీకొడతానని వివేకా కేసులో అప్రూవర్ గా మారిన దస్తగిరి సవాలు చేశారు. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో దస్తగిరి అప్రూవర్‌గా మారిన సంగతి తెలిసిందే. ఇటీవలే ఆయన బెయిల్ పైన విడుదల అయ్యారు. ఈ కేసు విచారణలో భాగంగా హైదరాబాద్ లోని నాంపల్లి కోర్టుకు దస్తగిరి హాజరయ్యారు. వైసీపీ ప్రభుత్వం నుంచి తనకు ప్రాణహాని ఉందని చెప్పారు. ఏపీలో వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు సంచలనాత్మకం అయినదని, దాన్ని నీరుగార్చేందుకు ప్రభుత్వం తనను ప్రలోభాలకు గురి చేస్తుందని దస్తగిరి ఆరోపించారు. తనను భయభ్రాంతులకు గురిచేయాలని వైసీపీ ప్రభుత్వం ప్రయత్నిం చిందని దస్తగిరి అన్నారు. జగన్ మోహన్ రెడ్డి, అవినాష్ రెడ్డి, వైఎస్ భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి, మనోహర్ రెడ్డి అందరూ తనను బెదిరించిన వారిలో ఉన్నారని అన్నారు. వివేకా కేసులో సీబీఐ దర్యాప్తు అధికారి రాం సింగ్ పై తప్పుడు ఆరోపణలు చేసేలా తనపై ఒత్తిడి చేశారని అన్నారు. వివేకా కేసు విషయంలో ఏపీలో రాజకీయంగా వైసీపీపై ఎఫెక్ట్ పడుతుంది కాబట్టి.. ఓట్లు పడని పరిస్థితి ఉంటుందని అన్నారు. అందుకే కేసు నీరుగార్చేందుకు.. తనకు రూ.20 కోట్ల డబ్బులు ఆశ చూపారని దస్తగిరి ఆరోపించారు. దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి కుమారుడు చైతన్య రెడ్డి ఓ డాక్టర్ తరహాలో జైలులోనికి ప్రవేశించి తనను ప్రలోభాలకు గురిచేశారని అన్నారు. నాంపల్లిలోని సీబీఐ కోర్టుకు వచ్చారు. తనను అరెస్టు చేయాలని ఆర్డర్స్ వచ్చాయని.. అందుకు నాంపల్లి కోర్టుకు వచ్చి రీకాల్ పిటిషన్ వేశానని అన్నారు. న్యాయమూర్తి కూడా దాన్ని అంగీకరించారని దస్తగిరి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి తనకు సెక్యూరిటీ ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డిని దస్తగిరి కోరారు. మార్చి 12కు కేసు వాయిదా పడినందున అప్పుడు మళ్లీ కోర్టుకు వస్తానని అన్నారు. యర్రగుంట్ల, వేముల పోలీసులు పెట్టిన అట్రాసిటీ, దాడి కేసుల్లో బెయిలు మంజూరు కావడంతో జైలు నుంచి దస్తగిరి బయటకు వచ్చారు. కడప జైలు అతిథిగృహంలో సీబీఐ అధికారులకు సమాచారం ఇచ్చి పోలీసు బందోబస్తు మధ్య పులివెందులకు వెళ్లారు. తాను ఎవరికి భయపడేది లేదని పులివెందులలో ఎంపీ అవినాష్ రెడ్డి ఇంటికి సమీపంలోనే తాను నివాసం ఉంటున్నానని దస్తగిరి ఇటీవల అన్నారు. ఎవరు ఏం చేసుకుంటారో చేసుకోండంటూ సవాల్ విసిరారు. రాజీకి రావాలని వైసీపీ పెద్దల నుంచి ఒత్తిడి ఉందని అన్నారు. వివేకా హత్యలో పాల్గొని తప్పు చేశానని మరోసారి అలాంటి తప్పు చేయదల్చుకోలేదని దస్తగిరి తెలిపారు. వివేకా కేసు తర్వాత తనపై వివిధ కేసులు మోపి మళ్లీ జైలుకు పంపారని దస్తగిరి ఆరోపించారు. అలా నాలుగు నెలల తర్వాత బెయిల్ వచ్చిందని అన్నారు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత ఆయన కీలక ఆరోపణలు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో వివేకానందరెడ్డి హత్యను అడ్డం పెట్టుకొని సానుభూతితో జగన్ ఎన్నికల్లో గెలు పొందారని ఆరోపించారు. ఇప్పుడు మళ్లీ అదే కుట్రతో ఎన్నికల్లో గెలవాలని ప్రయత్ని స్తున్నారని ఆరోపించారు.

# రైతు ప్రయోజానలకు దెబ్బ



(మొదటిపేజీ తరువాయి)

రుజువులు చూపారు. కాళేశ్వరం ప్రాజెక్టుల వల్లే పాతాళ గంగ పైకి వచ్చిందని.. భూగర్భజలమట్టం పెరిగిందని అన్నారు. తెలంగాణలో ఎత్తిపోతలకు తప్ప మరోమార్గం లేదని అన్నారు. ఇందుకోసం ఎంతడబ్బయినా ఖర్చుచేసి నీరు వాడుకో వాల్సిందే అన్నారు. ప్రజల అవసరాల ముందు డబ్బు ఖర్చు లెక్క కాదన్నారు. అయితే ఈ వాస్తవాలను వక్రీకరించి కాంగ్రెస్ నేతలు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని మండిపడ్డా. తెలంగాణకు నీరు కావాలంటే ఎత్తిపోయాల్సిందేనని కేటీఆర్ వివరించారు. తెలంగాణ రాష్ట్ర భౌగోళిక పరిస్థితి అలా ఉందని, మరో ప్రత్యామ్నాయం లేదన్నారు. ఇంజినీర్స్ చెప్పారు కాబట్టే ఎత్తి పోతలకు డిజైన్ చేశామని కేటీఆర్ వివరించారు. ఖర్చులు లాభాల లెక్కలు వేస్తే హాస్పిటల్స్, ఐఐటిలు కట్టొద్దని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని కేటీఆర్ ఫైర్ అయ్యారు. నీళ్లు రాకుండానే తెలంగాణ భూముల ధరలు పెరిగాయా? అని ప్రశ్నించారు. అసలు పనిని తాము చేశామని.. మిగిలిపోయిన కొసరు పని చేయకుండా తమను బద్నాం చేస్తున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ నిప్పులు చెరిగారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించిన కేటీఆర్.. మార్చ్ 1వ తేదీన 'చలో మేడిగడ్డ' కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఆ రోజున ఉదయం 8 గంటలకు 200 మందితో మేడిగడ్డకు వెళ్తామన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సహా ముఖ్య నేతలందరితో కలిసి దశల వారీగా కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శిస్తామని చెప్పారు. 'ఛలో మేడిగడ్డ' కార్యక్రమానికి కాంగ్రెస్ వాళ్లు వస్తానంటే వాళ్లను కూడా తీసుకెళ్తామన్నారు. అన్ని వాస్తవాలను ప్రజలకు వివరిస్తామని కేటీఆర్ తెలిపారు. దురదృష్టవశాత్తు రెండు పిల్లర్లకు పగుళ్లు వచ్చాయని.. గతంలో కూడా ఇలాంటి ఘటనలు జరిగాయని పేర్కొన్నారు కేటీఆర్. బెంగాల్‌లో ఫరక్కా బ్యారేజ్ కూలిందని గుర్తు చేశారు. తెలంగాణలో కడెం ప్రాజెక్టు, సింగూరు, మూసి గేట్లు కొట్టుకుపోయాయని, గుండ్లవాగు ప్రాజెక్ట్ సైతం కొట్టుకు పోయిందని కేటీఆర్ పేర్కొన్నారు. గుజరాత్‌లో మచ్చు ప్రాజెక్ట్ కూలిపోతే 2వేల మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. మేడిగడ్డ బ్యారేజీలో మూడు పియర్స్ కుంగితే సరి చేయొచ్చనని కేటీఆర్ చెప్పారు. మేడిగడ్డలో కాపర్ డ్యామ్ కట్టి రిపేర్ చేయొచ్చన్నారు. మేడిగడ్డపై విచారణ చేయాలని.. బాధ్యులు పై చర్యలు తీసుకోవాలని కేటీఆర్ పునరుద్ఘాటించారు. తమ మీద ఉన్న కోపాన్ని రైతులపై చూపొద్దని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. చిన్న ప్రమాదాన్ని భూతద్దంలో చూపి పొలిటికల్ మైలేజి పొందే ప్రయత్నాన్ని మానుకోవాలని హితవుచెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ పేరుతో ఇచ్చిన బిల్డప్ చాలు అని కాంగ్రెస్ ప్రభుత్వానికి కేటీఆర్ చురకలంటించారు. ముందు చేయాల్సిన పని చేయండని ప్రభుత్వ పెద్దలకు హితవుచెప్పారు. కాగ్ రిపోర్ట్ భగవద్గీత కురాన్, బైబిల్ కాదని గత కాంగ్రెస్ పాలకులే చెప్పారని పేర్కొన్నారు. చలో మేడిగడ్డ' కార్యక్రమానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రావడం లేదని చెప్పారు. ఈ కార్యక్రమానికి అవసరమైతే అనుమతి తీసుకుంటామని చెప్పారు. తెలంగాణ భవన్ నుంచి బస్సుల్లో కాళేశ్వరం వెళ్లి.. దశలవారీగా అన్ని చోట్లకు వెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా కాళేశ్వరం ప్రాజెక్ట్ సమగ్ర స్వరూపాన్ని తెలంగాణ ప్రజలతో పాటు ఆరోపణలు చేస్తున్న అధికార కాంగ్రెస్ నేతలకు చూపిస్తా మని స్పష్టం చేశారు. దశల వారీగా ప్రాజెక్టును సందర్శించి.. ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తా మన్నారు. అధికార కాంగ్రెస్ మేడిగడ్డపై చేస్తున్న కుట్రను ఎండగడతామని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ హయాంలో కడెం ప్రాజెక్టు, గుండ్ల వాగు, మూసీ ప్రాజెక్ట్, సింగూర్, పులిచింతల, ప్రకాశం బ్యారేజీ వంటి అనేక ప్రాజెక్టుల్లో సమస్యలు వచ్చాయి. పాడైన బ్యారేజీలు మరమ్మతుకు ఇంజినీరింగ్ పరిష్కారాలు ఉన్నాయి. ఓ కాపర్ డ్యాం నిర్మాణం చేసి ఆ 3 పిల్లర్లకు వెంటనే మరమ్మతులు నిర్వహించవచ్చు. మరమ్మతులు ఒకవైపు నిర్వహిస్తూనే.. అందుకు బాధ్యులైన వారిపైన చర్యలు తీసుకోవాలని శాసనసభలోనే మేం చెప్పాం. రాజకీయ వైరుధ్యాలు ఎన్ని ఉన్నా రైతు ప్రయోజనాలే అందరికీ ముఖ్యంగా ఉండాలి. కాపర్ డ్యాం నిర్మాణం చేసి వెంటనే మేడిగడ్డకు మరమ్మతులు నిర్వహించండి.' అని ప్రభుత్వాన్ని కోరారు. రానున్న వర్షాకాలంలో వచ్చే వరదతో 3 బ్యారేజీలను కొట్టుకుపోయే విధంగా కాంగ్రెస్ కుట్ర చేస్తోందని మండిపడ్డారు. ఇప్పటికైనా నేతలు డ్రామాలు ఆపి పరిష్కారంపై దృష్టి సారించాలని హితవు పలికారు.కాళేశ్వరం అంటే ఒక మేడిగడ్డ మాత్రమే కాదని.. 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 21 పంప్ హౌజ్ లు, 203 కిలోమీటర్ల సొరంగాలు, 1,531 కిలో మీటర్ల మేర కాలువలు, 98 కిలో మీటర్ల ప్రెజర్ మెయిన్స్, 141 టిఎంసీల స్టోరేజ్ కెపాసిటీ, 530 మీటర్ల ఎత్తుకు నీళ్ల ఎత్తిపోత, 240 టీఎంసీల వినియోగం.. ఇలా అన్నింటి సమహారమే కాళేశ్వరం అని కేటీఆర్ వివరించారు. కాళేశ్వరం అంటే కేవలం మేడిగడ్డ మాత్రమే అన్నట్లు ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అందుకే కాళేశ్వరంలో పొంగిపొర్లుతున్న నీళ్లను ప్రజలకు చూపిస్తాం. మేడిగడ్డకు కూడా మా పార్టీ ప్రతినిధి బృందం వెళ్తుంది. 40 లక్షల ఎకరాలకు నీరు అందించే కామధేనువు కాళేశ్వరం ప్రాజెక్టు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో కేసులు వేసి ప్రాజెక్టు కట్టకుండా అడ్డంకులు సృష్టించింది. ఈ ప్రాజెక్టు పూర్తైతే కేసీఆర్ కి పేరు వస్తుందని దుర్మార్గంగా వ్యవహరించింది. కాంగ్రెస్ కుట్రలకు దాటుకుని 400 పైగా అనుమతులు సాధించాం.' అని పేర్కొన్నారు. ఆకలికేకల తెలంగాణ అన్నం గిన్నెగా మారిందని... దేశానికి అన్నపూర్ణగా రూపొందుకుందని అన్నారు. 'రైతులు 3 కోట్ల టన్నుల ధాన్యం పండించారు. ఎకరం రూ.3 లక్షలు ఉన్నది ఈ రోజు రూ.30 లక్షలైంది. ఇవన్నీ కాళేశ్వరం ద్వారా అందిన ప్రతి ఫలాలు కాదా అని ప్రశ్నించారు. మీడియా సమావేశంలో మాజీమంత్రులు గంగుల కమలాకర్, జగదీవ్ రెడ్డి, శ్రీనివాసగౌడ్, సత్యవతి రాథోడ్ పాల్గొన్నారు.

## మరో రెండు గ్యారెంటీలకు శ్రీకారం

(మొదటిపేజీ తరువాయి)

ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా రూ. 500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని చెప్పారు. తాము ఇచ్చిన హామీలను నమ్మే ప్రజలు కాంగ్రెస్ కు ఓటేశారు..ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. సోనియా మాటిస్తే తెలంగాణలో తప్పకుండా చేస్తామన్నారు. ఆర్థికంగా నియంత్రణ పాటిస్తూ ముందుకెళ్తున్నామని చెప్పారు. నూటికి నూరుశాతం గ్యారంటీలు అమలు చేస్తాం.. ఎవరెన్ని ఎలాంటి దుష్ప్రచారాలు చేసినా నమ్మొద్దని సూచించారు. దేశంలో తెలంగాణ నమూనా తీసుకొస్తామని తెలిపారు. కట్టెల పొయ్యి నుంచి మహిళలకు విముక్తి కల్పించాలని ఆనాటి యూపీఏ ప్రభుత్వం భావించి.. రూ.1,500కే దేశంలోని పేదలందరికీ గ్యాస్ కనెక్షన్లు ఇచ్చింది. రూ.400 ఉన్న గ్యాస్ సిలిండర్ ధరను కేంద్రంలోని భాజపా రూ.1,200కి పెంచింది. పేదలకు గ్యాస్ సిలిండర్ భారం తగ్గించాలని రూ.500కే సిలిండర్ ఇస్తున్నాం. ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా మా ప్రభుత్వం ఆర్థిక నియంత్రణ పాటిస్తూ.. ఆరు గ్యారంటీలు అమలు చేసి తీరుతుంది' అని సీఎం స్పష్టం చేశారు. కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతోపాటు మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.ఎన్నో ఆర్థిక ఇబ్బందులున్నా పథకాలు అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కఅన్నారు. విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు. బడుగుబలహీన వర్గాల కోసం ఈ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. దేశమంతా ఈ రెండు గ్యారంటీల కోసం ఎదురుచూస్తుందన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా వెనకడుగు వేయబోమన్నారు. ఆర్థిక పరిస్థితిని చక్కబెడుతూనే హామీలు అమలు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై బీఆర్ఎస్ రోజూ దష్ప్రచారం చేస్తోందన్నారు. 200 యూనిట్లు వాడే వారికి మార్చిలోపు జీరో కరెంట్ బిల్లు వస్తుందని చెప్పారు భట్టి. పథకాల అమలులో ఎలాంటి ఆంక్షలు విధించడం లేదన్నారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేయడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. అర్హులు మిగిలి ఉంటే మండలాఫీసుల్లో అప్లై చేసుకోవాలి..ఇది నిరంతర ప్రక్రియ అని భట్టి విక్రమార్క చెప్పారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులున్నా పథకాలు అమలు చేస్తున్నామన్నారు. విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు. బడుగుబలహీన వర్గాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. దేశమంతా ఈ రెండు గ్యారంటీల కోసం ఎదురుచూస్తుందన్నారు. ఎన్ని ఇబ్బందులున్నా హామీల అమలులో వెనకడుగు వేయబోమని తెలిపారు. ఆర్థిక పరిస్థితిని చక్కబెడుతూనే హామీలు అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర చరిత్రలో ఈరోజు శుభపరిణామం అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రెండు గ్యారంటీలు మహిళలు మర్చిపోలేని అద్భుత పథకాలన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతీ కుటుంబానికి ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పారు. గ్యాస్ సిలిండర్ ధర ఎంతున్న రూ.500లకే ఇస్తామన్నారు. 40 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని చెప్పారు. అర్హులు ఎవరైనా ఉంటే బాధపడొద్దని..ఆరు గ్యారంటీల్లో త్వరలోనే మరో రెండు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పారు.

## మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదల

హైదరాబాద్,ఫిబ్రవరి27 : తెలంగాణలో మరో ఉపఎన్నికకు రంగం సిద్ధమయింది. మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు షెడ్యూల్ విడుదలయ్యింది. మార్చి 4న నోటిఫికేషన్ వెలువడనుండగా.. అదే రోజు నుండి నామినేషన్లు స్వీకరణ ఉంటుంది. మార్చి 11వ తేదీతో నామినేషన్లు స్వీకరణ గడువు ముగుస్తుంది. మార్చి 12న నానేషన్ల పరిశీలిస్తారు. మార్చి 14 వరకూ నామినేషన్ల ఉపసంహరణకు గడు వు ఉంటుంది. మార్చి 28న పోలింగ్, ఏప్రిల్ 2న ఓట్ల లెక్కింపు ఉంటుంది. మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ కోటాలో ఎమ్మెల్సీగా ఉన్న కసిరెడ్డి నారాయణరెడ్డి.. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేశారు. బీఆర్ ఎస్‌ను వీడి.. హస్తం అందుకున్న ఆయన.. కల్వకుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తర పున పోటీ చేసి గెలిచారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన ఆయన.. ఎమ్మెల్సీ పదవికి రాజీ నామా చేయడంతో ఆ స్థానం ఖాళీ అయి ంది. దీంతో అక్కడ ఉపఎన్నిక అనివార్యమైంది. లోక్ సభ ఎన్నికలకంటే ముందే ఇక్కడ ఎమ్మెల్సీ ఉపఎన్నిక నిర్వహించాలని ఈసీ నిర్ణయిం చింది. ఈ మేరకు సోమవారం షెడ్యూల్ విడు దల చేసింది. కాగా.. ఇటీవల జరిగిన ఎన్ని కల్లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసిన ఎమ్మెల్యే లుగా గెలిచిన కడియం శ్రీహరి, కౌశిక్ రెడ్డి సైతం ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేశారు. కడియం శ్రీహరి స్టేషన్ ఘన్ పూర్ నుంచి, కౌశిక్ రెడ్డి హుజూరాబాద్ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. ఆ ఎమ్మెల్సీ స్థానాలను కాంగ్రెస్ దక్కించుకుంది. పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, ఎన్ఎస్ యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ ఎమ్మెల్సీలయ్యారు. గవర్నరర్ కోటాలో ప్రొఫెసర్ కోదండరాం, మీర్ అమీర్ అలీఖాన్ లు ఎంపికయ్యారు. ఈ క్రమంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ స్థానాన్ని కూడా కాంగ్రెస్ దక్కించుకుంటుందా లేక బీఆర్ఎస్ గెలుస్తుందా అన్నది ఆసక్తిగా మారింది.

# రాజకీయ అవినీతిపై పక్షపాతధోరణి !

ఎన్నికల వేళ ఏ పార్టీ నాయకులైనా తము చెప్పదల్చుకున్నది.. మాత్రమే చెబుతారు. తాము ఘనంగా పాలించామని చెప్పుకుంటారు. తాము ప్రజలకు అంతా మంచే చేశామని చెబుతారు. అయితే అది నమ్మ మనమంతా గుడ్డిగా ఓట్లు వేస్తే మరో ఐదేళ్లు ఓడిపోవాల్సిందే. గత 75 ఏళ్లుగా జరుగుతున్న తంతు ఇదే. అందుకే ప్రజలే నాయకులకు ఎజెండా సెట్ చేయాలి. సమస్యలేమిటన్నది గ్రామాల వారీగా గుర్తించి ప్రకటించాలి. తాగుసాగునీటి సమస్యలు మొదలు, నిరుద్యోగం, విద్య,వైద్యరం గాలు, పన్నుల వ్యవస్థ తదితర అంశాలపై ప్రజలు చర్చించాలి. అవసరమైతే సమస్యల గురించి తెలుసుకుని చర్చించాలి. నిజానికి రాష్ట్రాల్లో అధికారం వెలగబెట్టిన వారు కానీ, దేశంలో అధికారం వెలగబెట్టిన వారు కానీ ప్రజల సమస్యలపై శ్రద్ధ పెట్టడం లేదు. దేశ ప్రజల సమస్యలపై అధికారంలో ఉన్న బిజెపి చిత్తశుద్ధి ప్రవర్తించడం లేదు. అవినీతిపై యుద్ధం అంటూ వందకోట్ల లిక్కర్ స్కామ్‌లో ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియాను అరెస్ట్ చేశారు. కానీ ఏడాదైనా కవిత విషయంలో చర్యలు లేవు. నిజంగానే అవినీతి జరిగివుంటే సిబైకి స్వేచ్ఛ ఇవ్వాలి. కాళేశ్వరంలో అవినీతి జరిగిందన్న మోడీ ఎందుకు చర్యలు తీసుకోలేదు. రైతుబంధులో అవినీతి జరిగింది. మిషన్ కాకతీయలో భారీ అవినీతి జరిగింది. బిజెపి నేతలకు చిత్తశుద్ధివుంటే ఈ అవినీతిపై ఎందుకు చర్యలు తీసుకోలేదు. అవినీతి కేసుల్లో బెయిల్‌పై ఉన్న జగన్‌ను ఇంతకాలం ఎందుకు రక్షించుకుంటూ వచ్చారు. ఇవన్నీ ఇప్పుడు ప్రజలముందున్న ప్రశ్నలు ఏ విషయంలో అయినా అవినీతి జరిగివుంటే తప్పకుండా చర్యలు తీసుకోవాల్సిందే. ఇదే సందర్భంలో అవినీతికి సంబంధించి ఎంతటి వారైనా ఉపేక్షించరాదు. వేలకోట్లు మింగిన అనేకమంది నేతలు, పారిశ్రామికవేత్తలు, బ్యాంకు రుణాల ఎగవేతదారుల విషయంలో ఇదే వైఖరిని అవలంబించి ఉంటే బాగుండేది. విచారణలో స్వపక్షం, వ్యతిరేక పక్షం అన్న రీతిలో వ్యవహరించడం నయవంచన తప్ప మరోటి కాదు. లిక్కర్ కేసే కాదు..అవినీతి కేసులన్నింటినీ విచారించాల్సిందే. ప్రజాధనాన్ని లూటీ చేస్తున్న వారు ఎంతటి వారైనా బోనులో నిలబెట్టాల్సిందే. ప్రధానంగా రాజకీయ అవినీతిని దునుమాడాల్సిందే. రాజకీయాలను అడ్డం పెట్టుకుని ప్రజాధానం లూటీ చేసేవారు మళ్లీ పోటీచేయకుండా చూడాలి. బ్యాంకులకు రుణాలు ఎగగవేసి దర్జాగా తిరుగుతున్న వారు ఎందరో ఇంకా దేశంలోనే ఉన్నారు. వారి చిట్టా తీయాల్సిందే. ఇకపోతే బిజెపికి అధికారం మీద ఉన్న యావ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కానరావడం లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఎంపిసీట్లు తమవే అంటూ రంకెలు వేస్తున్నారు. నిజానికి రెండు తెలుగు రాష్ట్రాలకు బిజెపి ఒరగబెట్టిందేమీ లేదు. అలాగే నిధులకు సంబంధించి రాజ్యాంగానికి అనుగుణంగా నెరవేర్చాల్సిన బాధ్యతను కూడా చేయడం లేదు. విభజన సమస్యలను వదిలేశారు. మరి ఏం చేశారని బిజెపికి ఎంపి సీట్లు ఇవ్వాలో ఇక్కడి నేతలు చర్చించాలి. కేవలం కెసిఆర్ అవినీతి, జగన్ అక్రమాలు అంటూ చేసే విమర్శలతో ప్రజలకు సంబంధం ఏమిటో చెప్పాలి. అలా అయితే కేంద్రంగా ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలి. వారి అవినీతి గురించి తెలిసీ మిన్నకుండడం కూడా దేశద్రోహంగానే పరిగణించాలి. డబుల్ ఇంజిన్ అంటూ ఊదరగొడుతున్న వారు బిజెపి పాలిత రాష్ట్రాల్లో పాలనపై చెప్పగలుగుతారా అన్నది ఆలోచన చేయాలి. అందుకే బిజెపి నేతల తీరు ప్రజలకు స్వాంతన కలిగించేలా లేదు. ఒకవేళ కెసిఆర్ లేదా జగన్ అవినీతికి పాల్పడితే విచారణ చేయించకుండా ఎందుకు పిట్ట బెదరింపులు చేస్తున్నారో అర్థం కావడం లేదు. గతంలో ప్రగతిభవన్‌లోకి వస్తాం.. ఫాంహౌస్‌లోకి వస్తాం.. మీ సంగతి చూస్తాం.. అంటూ సీఎం కేసీఆర్‌ను,జగన్‌ను బెదరించడం ద్వారా తాత్కాలికంగా ఉద్రిక్తతలు రెచ్చగొట్టారు. ఇప్పుడేమో కాంగ్రెస్ గ్యారెంటీలు అమలు చేయడం లేదంటూ గగ్గోలు పెడుతున్నారు. నిజంగానే కెసిఆర్ అవినీతికి పాల్పడినట్లు తెలిసన తరవాత కూడా ఎందుకు ఆధారాలతో బయటపెట్టలేక పోయారో చెప్పాలి. ప్రజలముందు నిలదీసివుంటే బిజెపి నిజాయితీ నిలిచేది. రాష్ట్రంలో నెలకొన్న సమస్యలను ఎత్తిచూపితే తప్పు లేదు. కానీ వాటికి పరిష్కారం చూపాలి. కేంద్రం ఏం చేస్తున్నదో చెప్పాలి. ప్రాంతీయ పార్టీల పాలనను ప్రశ్నిస్తున్న వారు తాము ఏం చేస్తారో చెప్పలేక పోవడం రాజకీయ వైఫల్యం తప్ప మరోటి కాదు. సమస్యలపై ప్రజల పక్షాలన ఎవరైనా కొట్లాడాల్సిందే. ప్రభుత్వాల తప్పులను నిలదీయాల్సిందే. ఎపిలో విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలోనూ కేంద్రాన్ని నిలదీస్తున్నారు. విభజన సమస్యలపైనా నిలదీస్తున్నారు. వివిధ హామీలు, ఉద్యోగాలు, నీటి పంపకాల పైనా కేంద్రాన్ని అన్ని పార్టీలు విమర్శిస్తున్నాయి. ఇది ప్రజాస్వామ్యంలో అవసరమే. అయితే రాష్ట్రం లోని బిజెపి రాష్ట్ర సమస్యలపై కేంద్రం ఇచ్చిన హామీల గురించి కేంద్రాన్ని కూడా ప్రశ్నిస్తే మంచిది. వీటిని ఎందుకు ప్రశ్నించడం లేదు. అంతెందుకు విభజన సమస్యల్లో ఏవైనా ఎందుకు పరిష్కరించరని కేంద్రాన్ని ఎందుకు నిలదీయడం లేదో అన్నది స్థానిక బిజెపి నేతలు ఆలోచించాలి. కేవలం మోడీని కీర్తిస్తూ..నిత్య జపం చేస్తున్నంత మాత్రాన ప్రజల సమస్యలు తీరాయని అనుకుంటే పొరపాటు. ఆకలి, అధికధరలు, నిరుద్యోగం, విద్య,వైద్యం వంటి సమస్యలపై క్షేత్రస్థాయి అద్యయనం చేసి, మోడీకి వివరించారా అన్నది చెప్పాలి. నిజానికి బిజెపి నేతలు ఎవ్వరూ ప్రజల సమస్యలను ప్రస్తావించే ప్రయత్నం చేయడంలేదు. ప్రజలు ఎదుర్కొంటున్న ధరలు, జిఎస్టీ మొదలు, గ్యాస్ భారం, నిత్యావసర ధరలపై ఒక్కమాటా మాట్లాడం లేదు. వీటిని ప్రధాని మోడీతో చర్చించే సాహసం చేయడం లేదు. ఓ జాతీయ పార్టీ అవలంబించాల్సిన రీతి వారిలో ఎక్కడా కానరావడంలేదు. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి లేదు. ప్రజల సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకుని వెళతామన్న లక్ష్యాన్ని ఆయా రాష్ట్రాల బిజపినేతలు ప్రకటించడం లేదు. మోడీ అంతా మంచే చేస్తున్నారని స్వామి భక్తి ప్రకటించి, ప్రజలను వంచించాల్సిన అసవరం లేదు. విశాఖ ఉక్కును తుక్కు కింద అమ్మేస్తున్నారు. ఇక కడప ఉక్కు రావడం కల్ల కాకమరోటి కాదు. బయ్యారం ఉక్కు, ఖాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై బిజెపి నేతలు ఎందుకు మాట్లాడరు.

# త్వరలోనే మెగా డిఎస్సీ

- భారీ స్థాయిలో ఉద్యోగాలు భర్తీ చేస్తాం
- తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వచ్చింది
- పార్లమెంట్ ఎన్నికల్లోనూ సత్తా చాటాలి
- రాజీవ్ ఆరోగ్య శ్రీ రూ.10 లక్షలకు పెంచాం
- చేవెళ్ల సభలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి27 : తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నిర్వహించిన'జనజాతర' బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో చూపించిన మాదిరి పార్లమెంట్ ఎన్నికల్లోనూ సత్తా చాటాలని పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. గత ప్రభుత్వంలో అణిచివేతకు గురైన అందరూ కాంగ్రెస్ వైపు ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ విజయంలో ఎందరో కార్యకర్తలు శ్రమ,



రక్తం ఉందన్నారు. కార్యకర్తల త్యాగాన్ని ఎప్పటికీ మర్చిపోలేనన్నారు. వాళ్ల రుణం తీర్చుతానని టైమ్ వచ్చిందన్నారు. సోనియా గాంధీ సెప్టెంబర్ 17వ తేదీన తెలంగాణకు వచ్చి ఆరు గ్యారంటీలు మాట ఇచ్చిందని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలకి వచ్చిన రెండు రోజుల్లోనే రెండు కీలక హామీ అమలు చేసి చూపించామన్నారు. ఇప్పుడు మరో రెండు గ్యారెంటీలను అమలు చేశామన్నారు. ఇచ్చిన మాటను సోనియా గాంధీ, కాంగ్రెస్ పార్టీ ఏనాడు తప్పలేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజల చిరకాల కోరికన తెలంగాణను కోట్లాది ప్రజల ముఖాల్లో చిరునవ్వు కోసం చిరునవ్వు నింపారని అన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాజీవ్ ఆరోగ్య శ్రీ రూ.10 లక్షలకు పెంచామని తెలిపారు. ఇవాళ్ల పేద ప్రజలు సైతం పెద్ద పెద్ద కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లి చికిత్సలు చేయించుకుంటున్నారని అన్నారు. పేదల గురించే కాదు.. నిరుద్యోగుల గురించి కేసీఆర్ ఏనాడూ ఆలోచించలేదని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేవలం తన కుటుంబ సభ్యులకు మాత్రమే అందరికీ ఉద్యోగాలు ఇప్పించుకున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే 25వేల మందిరికి ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చామన్నారు. త్వరలోనే మెగా డిఎస్సీ వేసి భారీ స్థాయిలో ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు.పోరాటాల నేపథ్యంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. అభయ హస్తం మాటను సోనియా గాంధీ ఇచ్చిందన్నారు. ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటామని అన్నారు. గత ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. అధికారంలోకి వచ్చిన తమ ప్రభుత్వం 2 లక్షల ఉద్యోగాలను పూర్తి చేస్తామన్నారు. గత ప్రభుత్వం ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు పక్కకు పెట్టి ఈ ప్రాంతానికి నీళ్లురాకుండా చేసిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తమ్మిడి హట్టి వద్ద కట్టాల్సిన ప్రాజెక్టును మేడిగడ్డ వద్ద కట్టారన్నారు. నిపుణులు ,ఇంజనీర్లు వద్దంటున్న మేడిగడ్డ వద్ద కట్టారన్నారు. అద్భుతంగా కట్టామని చెప్పుకుంటున్న కేసీఆర్ చెప్పిన ప్రాజెక్టుకు ఇవాళ్ల పగుళ్లు ఏర్పడ్డాయన్నారు. గత పాలకులకు రూ. లక్ష కోట్ల నిధులు గోదావరిలో పోసి వృధా చేశారన్నారు.అంతకు ముందు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు గ్యారెంటీలను అమలు చేసి చూయించిందన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం ఉద్యోగులకు వేతనాలు కూడా ఇవ్వలేదన్నారు. ఉన్న ఖజానాను మొత్తం ఖాళీ చేశారరన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు క్రియేట్ చేశారన్నారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ హస్తంలో ఆరు గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేస్తామన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ప్రతి అంశాన్ని అమలు చేస్తామన్నారు. గత పాలకులకు కాంగ్రెస్ వచ్చేది లేదు.. ఇచ్చేదు లేదు అని వెటకారంగా మాట్లాడారన్నారు. ప్రజా బలంతో అధికారంలోకి వచ్చి చూపించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడే నాటికి ఖజానాలో చిల్లిగవ్వ కూడా లేదన్నారు. ఖజానా ఖాళీ ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామన్నారు. ఆర్థిక క్రమ శిక్షణతో పని చేస్తూ.. నిధులు సమకూర్చుకుని ప్రనజలకు మేలు చేస్తున్నామన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడిన 48 గంటల్లోనే గ్యారంటీలను అమలు చేశామని అన్నారు. రూ. 500లకే గ్యాస్ సిలిండర్ పథకాన్ని నేడు ప్రారంభించుకున్నామన్నారు. ఈ పదేళ్లలో మోదీ సర్కార్ తెలంగాణకు ఇచ్చింది ఏమీ లేదన్నారు. విభజన హామీలను నెరవేర్చని బీజేపీకి ఎందుకు ఓటు వేయాలని ఆయన ప్రశ్నించారు.

# ఖాతాదారులపై ఛార్జీల దాడి

- మొండి బకాయిలపై నిర్లక్ష్యం
- బ్యాంకుల తీరుతో సామాన్యులపై భారం



ముంబయి,ఫిబ్రవరి27 : దేశంలో బ్యాంకులకు రుణాలు ఎగవేసిన వారి విషయంలో ఎలాంటి చర్యలు కానరావడం లేదు. కొందరు దేశం విడిచి పారిపోయారు. వారు ఇప్పట్లో తిరిగి వస్తారని కానీ, ఎగవేసిన రుణాలను చెల్లిస్తారన్న ఆశలు మాత్రం కానరావడం లేదు. గత పదేళ్లుగా ఇది చూస్తూనే ఉన్నాం. నల్లధనం తీసుకురాలేదు. ఎగవేతదారులను పట్టి తేలేక పోయాం. ఇకపోతే కాలక్రమేణా బ్యాంకులు సామాన్యలకు దూరం అవుతున్నాయి. రకరకాల ఛార్జీలతో ఖాతాదారులను వేధిస్తున్నారు. ఎటిఎం మొదలు ఎలాంటి పనికైనా ఛార్జీలు వసూలు చేస్తున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముఖగా ఉన్న బ్యాంకింగ్ రంగంలో నూతన విధానాలు అమలు చేయడంలో ఆలస్యం వల్ల బ్యాంకులు తీవ్ర ఒత్తిడిని

ఎదుర్కొంటున్నాయి. నిర్వహణ వ్యయం పెరగడం, ప్రాజెక్టులకు తగు సమయంలో అనుమతులు లభించక పోవడం తదితర పరిణామాలు కంపెనీల చెల్లింపులపై ఒత్తిడిని పెంచాయి. ఇప్పటికే బ్యాంకులు మొండి బాకీల కింద కేటాయింపులు చేశాయని క్రిసిల్ రిపోర్టులో పేర్కొంది. కొత్త నిధులు లభిస్తేనే రుణాల మంజూరులో వృద్ధికి దోహదం చేయనుంది. బ్యాంకుల తీరు కారణంగా బ్యాంకుల్లో డబ్బు దాచుకునేందుకు ఎవరూ పెద్దగా ఆసక్తి చూపడం లేదు. ఖాతాదారులకు అండగా ఉండాల్సిన బ్యాంకులు పనితీరు రానురాను వారినుంచి ముక్కుపిండి ఏ రూపంలో డబ్బులు వసూలు చేయాలో అన్న రీతిలో ఉంటున్నాయి.ఇకపోతే మొండి బాకీల భారం సామాన్యులపై భారీగా పడుతోంది. వాటి నష్టాన్ని పూడ్చుకోవడానికే అన్నట్లుగా బ్యంకులు ఖాతాదారులపై ఇష్టం వచ్చినట్లుగా ఛార్జీలు వేస్తున్నారు. పెద్దనోట్ల రద్దు తరవాత ఆయా బ్యాంకులు విధిస్తున్న ఛార్జీలు చూస్తే బ్యాంక్ ఖాతా లేకపోవడమే ఉత్తతమని భావిస్తున్నారు. మరోవైపు పాతబకాయిల వసూలుకు సంబంధించి నిర్దుష్ట విధానం అవలంబించడం లేదు. మొండిబకాయిదారుల పేర్లను వెల్లడించాలని గతంలో సుప్రీం ఆదేశించిన ఎందుకనో ఆర్‌బిఐ ముందుకు రావడం లేదు. మొత్తంగా మొండిబకాయిల దెబ్బకు బ్యాంకుల నడ్డి విరుగుతోంది. దేశంలోని 50 అతిపెద్ద రుణ ఖాతాల మొండి బాకీల వల్ల వివిధ బ్యాంకులు దాదాపుగా రూ.2.4 లక్షల కోట్లు వదులుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ప్రముఖ రేటింగ్ ఎజెన్సీ క్రిసిల్ గతంలోనే విశ్లేషించింది. ఈ నివేదిక ప్రకారం యాభై కంపెనీలకు ఇచ్చిన అప్పుల్లో మొండి బాకీలుగా మారిన మొత్తంలో 60 శాతం మేర రద్దు చేసుకోవాల్సిన దుస్తితి నెలకొంది. వీటి మొండిబకాయిలు రూ.4 లక్షల కోట్ల మేర ఉన్నాయి. 50 కంపెనీల్లో 30 శాతం అప్పులు మెటల్ రంగానివే అని గుర్తించారు. నిర్మాణ రంగం 25 శాతం, విద్యుత్ 15 శాతం చొప్పున బ్యాంకులకు నిరర్థక ఆస్తులను మిగిల్చాయి. 2017 మార్చి 31 నాటికి బ్యాంకుల మొత్తం మొండి బాకీలు రూ.8 లక్షల కోట్లలో ఈ 50 కంపెనీల వాటా దాదాపుగా సగం మేర ఉన్నాయి. మొత్తం నిరర్థక ఆస్తుల్లో కనీసం సగానికి పైగా రుణాలు ఈ రంగాలివే. భారత జిడిపిలో ఇవి 5 శాతం. ఆర్థిక విలువ ఆధారితంగా ఈ రైటాఫ్ విలువను లెక్కించామని క్రిసిల్ రేటింగ్స్ చీఫ్ వెల్లడించారు. చివరిగా తీసుకునే రైటాఫ్ విలువ, బ్యాంకుల అంచనాలు, సబ్సిడరీలు వాల్యుయేషన్, కమోడిటీతో మిలితమయ్యే రంగాల ధరల అవుట్‌లుక్‌తో ప్రభావితమై ఉంటుందని క్రిసిల్ వివరించింది. ఈ కంపెనీలన్నీ వ్యాపారంలో సమగ్రత కలిగిలేవని పేర్కొన్నారు.

# మెదడుకు సాన బెట్టండిలా..

## నూతన జీవన విధానాలతో మెదడు వాడకం పూర్తిగా తగ్గుతోంది.



ఆధునిక పోకడలతో, అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ తో పాటుగా మెదడుకు కొంత భారం తగ్గిందనుకొంటున్నారు కదా వాస్తవికంగా ఆలోచిస్తే మెదడు లో జరగాల్సిన అభివృద్ధి ఆగిపోతుందేమోననే భయం వేస్తోంది. మెదడును ఎంతగా వాడుకుంటే అంతగా దాని (మెదడు) పని తనం పెరుగుతుంది. కాని ప్రస్తుత పరిస్థితులు అందుకు భిన్నంగా తయారవుతున్నాయి. మనిషీ శరీరంలోని ఏదైనా అవయవం పని చేయక పోతే నొప్పి, బాధ అనిపిస్తుంది. వెంటనే ఆ అవయవం పూర్తిగా బాగు అయ్యేంతవరకు శ్రద్ధ వహిస్తున్న మనిషీ, అదే ఉజ్వల మైన భవిష్యత్తును మన కళ్ల ముందుకు తీసుకు వచ్చే ప్రధానమైన అవయవం మెదడు ను ఎలా వాడుకోవాలో తెలియకనో ఏమో మెదడు పని తీరు పై శ్రద్ధ చూపడం లేదు. ఒక రోజు సాఫ్ట్ వేర్ ఉద్యోగి ఉదయాన్నే లేచి ఆఫీసుకు బయలుదేరుదామని సిద్దమయ్యాడు తీరా టై కనిపించడం లేదని లేదా వెహికిల్ కీ కనిపించడం లేదని భార్యపైకి చిందులు వేసే సంఘటనలు కోకోల్లలు.జేబులోనే పెన్ను ఉంటుంది కాని పెన్ను కోసం వెతికే వాల్లు కూడా ఉన్నారు. కిరాణం షాపులోకి వెళ్లి ఏదైనా వస్తువులు కొంటే వెంటనే కాలిక్యులేటర్ తీసుకొని లెక్క చేసి డబ్బులు ఎంత ఇవ్వాలో చెబుతున్నాడు. నోటికి చేయాల్సిన చిన్న చిన్న లెక్కలకు కూడా కాలిక్యులేటర్ ను ఉపయోగిస్తూ తన మెదడు మొద్దు బారే విధంగా తయారు చేసుకుంటున్నాడు. ఎందుకిలా జరుగుతోంది. మారుతున్న కాలానికి అనుగుణంగా మనిషి జీవితాలు, జీవన విధానాలలో మార్పులు, చేర్పులు చోటు చేసుకుంటున్నాయి. ప్రపంచాన్ని అరచేతి (మొబైల్ ఫోన్) లోనే వీక్షిస్తున్న మనిషికి అప్పుడప్పుడు విచిత్రమైన కష్టాలు తెచ్చిపెడుతున్నాయి. సమయానికి గుర్తుకు రాని యూజర్ ఐడీలు, పాస్ వర్డ్ లు , సీక్రెట్ కోడ్ లతో మతి మరుపు వచ్చిందేమోనని అనుమానాన్ని కూడా మెదడు గుర్తు చేస్తుంది.మెదడును చలాకీలా పనిచేయించుకోవడం మన చేతుల్లోనే ఉంది. ఇందుకోసం కొన్ని చిట్కాలు పాటిస్తే సరిపోతుంది. ఇవి జ్ఞాపకశక్తి మెరుగుపరచుకోవడానికి దోహదం చేస్తాయి. మెదడు సమర్థవంతంగా పని చేయాలంటే ధ్యానం, యోగా, పోషక విలువలు గల ఆహారం, శారీరక మరియు మానసిక వ్యాయామంలు ఎంతో దోహదం చేస్తాయి.ఒకప్పుడు మతిమరుపు అనేది తాతలు, అమ్మమ్మలు, బామ్మలు, నానమ్మలు, వృద్ధులలో ఉండేది. కాని ఇది ప్రస్తుతం అందరిని వేధిస్తున్న సమస్య. విద్యార్థులకు పరీక్షలలో ప్రశ్నలకు జవాబులు గుర్తుకు రాక వేదనకు గురయ్యేవారెందరో, వాస్తవానికి గత దశాబ్దకాలం నుంచి గమనిస్తే మనం మెదడును పూర్తిస్థాయిలో వాడుకోవడం లేదనే చెప్పాలి. ప్రతి అవసరానికి ఏదో ఒక సాధనం మీద ఆధార పడుతూ మెదడు వాడకాన్ని పూర్తిగా తగ్గించేశాం. దీనివల్ల మెదడు పూర్తి స్థాయిలో పని చేయక డిమెన్షియా, అల్జీమర్స్ వంటి తీవ్ర మతి మరుపు సమస్యల ముప్పు పెరుగుతోంది.2015 నాటి ప్రపంచ అల్జీమర్స్ నివేదిక ప్రకారం మనదేశంలో 41 లక్షలమంది అల్జీమర్స్ తో బాధ పడుతున్నారు. 2050 నాటికి ప్రపంచ వ్యాప్తంగా డిమోన్షియాతో బాధపడే వారిలో 50% ఆసియాలోనే ఉంటారని హెచ్చరిస్తున్నారు. కాబట్టి వీలైనవంతవరకు మెదడుకు పని చెప్పడం ఉత్తమం.

**పాటించాల్సిన పద్దతులు:** ఒంటికాలు వ్యాయామం: ఏక పాదాసనం ఒక కాలు పై నిలబడి చేసే వ్యాయామాలు శరీర నియంత్రణకు, తూలి కింద పడకుండా ఉండటానికి జ్ఞాపకశక్తి మెరుగ్గా ఉండటానికి దోహదం చేసే నాడీ కణాలను ప్రేరేపిస్తాయి. మానసిక వ్యాయామం: మెదడుకు పదును పెట్టె పదకేళీలు, సుడోకు, లాజికల్ సమస్యల సాధన, పజిల్స్ , అబ్రివేషన్స్ గుర్తుకు తెచ్చుకోవడం, ద్యానం లాంటివి చేస్తూ ఉండాలి.కొత్త విషయాలు అన్వేశిస్తూ నేర్చుకోవడం: మెదడులో సమాచార ప్రసారం ఒక నాడీ కణం నుంచి మరో నాడీ కణానికి ప్రసరిస్తూ ఉంటుంది. కొత్త విషయాలతో నాడి కణాల మధ్య కొత్త బంధాలు ఏర్పడుతాయి. ఇలాంటి కొత్త బంధాలు మెదడును చురుకుగా తయారు చేస్తుంది. కొత్త బాష, సంగీతం, వంటలు... మొదలగునవి.కొత్త వ్యక్తులతో పరిచయాలు: మనకు మనమే ఏదో ఒక పనిని కల్పించుకొని దానిలో నిమగ్నం కావడం, కొత్త వ్యక్తులను కలవడం, పరిచయాలు, ఆలోచనా విధానాలలో మార్పు చేసుకోవడం, సాధారణంగా మనం ఏ వృత్తిలో ఉంటే ఆ వృత్తి వారినే కలుస్తూ ఉంటాం మంచిదే కాని ఇతర వృత్తుల వారినే కలిస్తే వైవిధ్య భరిత ఆలోచనలు వస్తాయి, కొత్త విషయాలు తెలుస్తాయి.శారీరక వ్యాయామం: రోజూ కనీసం అరగంట సేపు శారీరక వ్యాయామం చేస్తే శారీరక ఆరోగ్యానికి, మానసిక ఆరోగ్యానికి మేలు చేస్తుంది.నిద్ర: రోజులో 6 నుంచి 7 గంటల పాటు నిద్ర పోవడం వల్ల జ్ఞాపకాలు స్తిర పడుతాయి. ఏకాగ్రత కుదురుతుంది. మెదడు చురుకుగా పనిచేస్తుంది.

### మెదడు చురుకుగా పని చేయడానికి పోషక ఆహారం

**విటమిన్ బి, సి, ఇ, కె. :** మెదడు క్షీణతను తగ్గించడానికి, విటమిన్ బి6, బి 12, ఫోలిక్ ఆమ్లం, కలిగిన ఆకు కూరలు, చికెన్ , గ్రుడ్లు వంటి వాటిలో ఉంటాయి. విటమిన్ సి అధికంగా ఉండే నిమ్మ, బత్తాయి, విటమిన్ ఇ, (విషయ గ్రహణ శక్తి) దంపుడు బియ్యం, మరియు విటమిన్ కె అధికంగా ఉండే అరటి, గోబి పువ్వు లాంటివి తీసుకోవాలి.

**పొట్టు తీయని ధాన్యాలు:** మెదడుకు నిరంతరం శక్తి అందుతేనే ఏకాగ్రత కుదురుతుంది, పొట్టు తీయని ధాన్యాలు తింటే నిధానంగా జీర్ణ మవుతూ రక్తంలోకి నెమ్మదిగా గ్లూకోజు విడుదల అవుతూ మెదడుకు నిరంతరం శక్తి అందుతుంది. కాబట్టి దంపుడు బియ్యం, రాగులు, సజ్జలు, జొన్నల వంటి ధాన్యాలు తినడం అలవాటు చేసుకోవాలి.

**చేపలు:** మెదడుకు కీలకమైన కొవ్వు ఆమ్లాలు మన శరీరం తయారు చేసుకోలేదు.వీటిని ఆహారం ద్వారానే పొందాలి. చేపలు, అవిసెలు, సోయాబీన్స్ వంటివి తరచుగా తీసుకోవడం వల్ల మెదడు పనితీరు, గుండె పనితీరు మెరుగవుతుంది.

పై వాటితో పాటుగా జ్ఞాపకశక్తి, ఆలోచనా నైపుణ్యాలను పెంపొందించే జింక్, ఒత్తిడిని తగ్గించే మెగ్నిషియం, మూడ్ ని ఉత్సాహపరిచే సెరటోనిన్ అధిక మొత్తంలో లభించే గుమ్మడి గింజలు తీసుకోవాలి. ప్రతీది చేయలేం, కానీ ప్రయత్నిస్తే కష్ట0గా అనిపించే వాటిని కూడా పరిష్కరించుకోవచ్చు.



- డా.అట్ల శ్రీనివాస్ రెడ్డి స్పెషల్ ఎడ్యుకేటర్
రిహాబిలిటేషన్ సైకాలజిస్ట్ ఫ్యామిలీ కౌన్సెలర్
9703935321

# చెన్నై పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు

## నేటినుంచి అంగరంగ వైభంగా ఉత్సవాలు

చెన్నై,ఫిబ్రవరి27 : చెన్నైలోని స్థానిక జీఎన్ చెట్టిరోడ్డులో వున్న పద్మావతి అమ్మవారి ఆలయంలో ఈనెల 28న బుధవారం నుంచి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి ఆలయాన్ని పుష్పాలతో సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం కుంకుమార్చనతో ప్రారంభం అయ్యింది. సాయంత్రం విష్వక్సేన ఆరాధన అంకురార్పణ జరగనున్నాయి. బ్రహ్మోత్సవాల్లో తొలిరోజు ఉదయం మధ్య ధ్వజారోహణం జరగనుండగా, సాయంత్రం 7 గంటలకు చిన్న శేషవాహనంపై తాయారు అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. అదే విధంగా 29న ఉదయం 9 గంటలకు పెద్ద శేష వాహనం, సాయంత్రం 7 గంటలకు హంస వాహనం, మార్చి 1వ తేదీన

ఉదయం 9 గంటలకు ముత్యపు పందిరి, సాయంత్రం 7 గంటలకు సింహవాహనం, 2వ తేదీన ఉదయం 9 గంటలకు కల్పవృక్ష వాహనం, సాయంత్రం 7 గంటలకు హనుమంత వాహనం, 3వ తేదీన ఉదయం 9 గంటలకు పల్లకి ఉత్సవం, సాయంత్రం 7 గంటలకు గజ వాహనం, 4న ఉదయం 9 గంటలకు సర్వభూపాల వాహనం, సాయంత్రం 7 గంటలకు గరుడ వాహనం, 5న ఉదయం 9 గంటలకు సూర్యప్రభ వాహనం, సాయంత్రం 7 గంటలకు చంద్రప్రభ వాహనం, 6న ఉదయం 9 గంటలకు రథోత్సవం, సాయంత్రం 7 గంటలకు అశ్వవాహనంపై అమ్మవారు భక్తులను కటాక్షించనున్నారు. 7వ తేదీ ఉదయం 9 గంటలకు చక్రస్నానం, 8న ఉదయం 9 గంటలకు పుష్పయాగం జరగనుంది. ప్రతిరోజూ సాయంత్రం జీఎన్ చెట్టిరోడ్డు, బోగ్‌రోడ్, విజయరాఘవరోడ్డు, నాయర్ రోడ్డుల్లో అమ్మవారి ఊరేగింపు ఉంటుందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తమిళనాడు,పుదుచ్చేరి ఆలయాల సలహామండలి అధ్యక్షుడు ఏజే శేఖర్ తెలిపారు. సోమవారం సాయంత్రం ఆయన మండలి ఉపాధ్యక్షుడు శరణ్‌రెడ్డి, సభ్యులు బి.మోహన్‌రావు, పీవీ కృష్ణారావు, కె.అనిల్ కుమార్‌రెడ్డి, కిశోర్, కార్తికేయన్, జయదేవ్, టీటీడీ సూపరింటెండెంట్ పుష్పలత తదితరులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ... బ్రహ్మోత్సవాల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. ఉదయం, సాయంత్రం అన్నదానం నిర్వహించనున్నామని, ప్రసాదాల వితరణ కూడా ఉంటుందన్నారు. ఎంతమంది భక్తులు వచ్చినా ఇబ్బంది లేకుండా ఉండేలా చర్యలు చేపట్టామన్నారు. ప్రత్యేక పోలీసు భద్రత కూడా ఏర్పాటు కానుందని వివరించారు.బ్రహ్మోత్సవాలసందర్భంగా ప్రతిరోజూ సాయంత్రం పలువురు కళాకారులు పెరుమాళ్, తాయారు కీర్తనలు ఆలపించనున్నారని పేర్కొన్నారు.

## 28న రూరల్ మండల ఎంపీపీ ఎన్నిక

జగిత్యాల ఫిబ్రవరి 27 (ప్రజామంటలు):



28నబుధవారం జరిగే రూరల్ మండల ఎంపీపీ ఎన్నిక విషయంలో బిఆర్ఎస్ పార్టీ మండల పరిషత్ సభ్యులకు విప్ జారీ కోసం బిఅర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు కెసిఆర్ జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ లకు ఆథరైజ్డ్ లెటర్ ఇవ్వడం జరిగింది. ఇట్టి పత్రాన్ని ఎన్నికల అధికారి మధన్ మోహన్ అడిషనల్ డిఆర్ డిఎకు అందజేసిన బిఅర్ఎస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు బాల ముకుందం, పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు దావ సురేష్, బిఅర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లాల ఆనంద్ రావు.

## గౌతమ ఆశ్రమ పాఠశాల క్రీడోత్సవం

జగిత్యాల ఫిబ్రవరి 27 (ప్రజామంటలు):





జిల్లా కేంద్రంలోని గౌతమ ఆశ్రమ పాఠశాల క్రీడోత్సవ వేడుకలు మంగళవారం దరూర్ క్యాంపులోని క్రీడా మైదానంలో ప్రారంభమైనాయి. కబడ్డీ, కోకో, క్రికెట్, అథ్లెటిక్స్ తదితర క్రీడలను ఎంఈఓ గాయత్రి ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులతో పరిచయం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఈఓ గాయత్రి మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక దృఢత్వ ముతోపాటు, మానసిక స్థయిర్యం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని అన్నారు. విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యత కల్పిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. క్రీడల్లోని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కంది కైలాసం, డా. కంది శరత్ చంద్ర,నాగమణి,పిఈటి నాగరాజు, ఉపాధ్యాయ బృందం కవిత, బద్రి. శ్రీనివాస్, శిరీష, సంధ్య, పవన్, మధుకర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బీర్పూర్ మండలంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తనయుల పర్యటన

బీర్పూర్ ఫిబ్రవరి 27 (ప్రజామంటలు):



బీర్పూర్ మండలంలోని తాళ్ల ధర్మారం గ్రామంలో రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల పండుగలో కాంగ్రెస్ నాయకులు తాటిపర్తి రామచంద్ర రెడ్డి సోదరుడు బాలకృష్ణ రెడ్డి తో పాల్గొన్నారు. రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం లో ప్రత్యేక పూజలలో పాల్గొని ఆశీర్వచనాలు పొందారు. అన్నింటి కన్నా ప్రమాదకరమైన వృత్తి గౌడ సోదరులది వారి ధైర్యానికి అభినందించాలి అన్నారు. రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీషులు అందరి పై ఉండాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ మండల కాంగ్రెస్ నాయకులు ఎంపీపీ వైస్ ఎంపీపీ సింగిల్ విండో చేర్మెన్ సర్పంచులు ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు వివిధ హోదాలో ఉన్న ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎగ్జామ్ కిట్స్ పంపిణీ చేసిన డా. కడియం కావ్య



ధర్మసాగర్ పిబ్రవరి 27 (ప్రజామంటలు): పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు లభించే విద్యా విషయక ప్రోత్సాహాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని కడియం ఫౌండేషన్ ఛైయిర్ పర్సన్ డాక్టర్ కడియం కావ్య అన్నారు. మంగళవారం ధర్మసాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ధర్మసాగర్ పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు నిట్ వరంగల్ ఆలమ్నీ అసొసియేషన్, కడియం ఫౌండేషన్ వారు సంయుక్తంగా విద్యార్థులకు ఎగ్జామ్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... విద్యార్థి భవిష్యత్ కు ప్రేరణగా నిలుస్తున్న కిట్స్ పంపిణీ ప్రక్రియను ఎంచుకోవడం ద్వారా నిట్ ఆలమ్నీ తన దిశానిర్దేశన స్ఫూర్తిని చాటుకుందని డాక్టర్ కావ్య ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తమ సమకాలికులైన ప్రైవేట్ కార్పొరేట్ విద్యార్థులతో పోటీ పడడానికి శ్రమ పడాల్సి వస్తుందని డాక్టర్ కడియం కావ్య అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేదోడు వాదోడుగా ఉంటూ వారు పరీక్షలో పోటీతత్వాన్ని పెంచుకునే అవకాశం కలిగిందన్నారు. ఎగ్జామ్ కిట్ లో ఆల్ ఇన్ వన్ నోట్స్, ఎగ్జామ్ ప్యాడ్స్, స్టేషనరీలతో పాటు 150 మంది విద్యార్థులకు పండ్ల పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అస్నాల శ్రీనివాస్, ఆలమ్నీ పక్షాన చంద్రగిరి శ్రీనివాస్, రవి పులి తదితరులు పాల్గొన్నారు.

# జీవన్ అంకుల్ ఓడితే ఇద్దరు మంత్రులే!

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి**

జగిత్యాల ఫిబ్రవరి 27( ప్రజామంటలు):



ఎంపీగా జీవన్ రెడ్డి అంకుల్ కు టికెట్ దక్కి పోటీలో ఓడితే రాష్ట్రం లో మంత్రి పదవి దక్కుతుందని, మోడి ప్రభంజనం తో ఎంపి అరవింద్ కచ్చితంగా గెలిచి కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి అన్నారు. జగిత్యాల లోని కమలా నిలయం లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వాఖ్యలపై ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జగిత్యాల లో బీజేపీ సంకల్ప యాత్ర ముగియక ముందే ఎక్కడ ఒడిపోతనోననే భయం తో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టారని ఎద్దేవా చేశారు. ఇందిరా గాంధీ అపర కాళిక అని తాను అనలేదని వాజ్ పాయ్ మీడియా కు చెప్పిన వీడియో చూడాలని చురకలంటించారు. మీ కాంగ్రెస్ నాయకులు ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి బలి దేవత అని సంభోదించిన విషయాన్ని మరిచిపోయారని మండిపడ్డారు. అప్పటి యువ నాయకుడు అరవింద్ అన్న చెరుకు రైతుల కోసం పాదయాత్ర చేశారని గుర్తు చేశారు. వైఎస్ రాజ శేఖర్ రెడ్డి హాయం లో వేసిన హౌజ్ కమిటి లో జీవన్ రెడ్డి మెంబర్ గా ఉండి రైతుల కోసం ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. దశాబ్దాల కాలం లో రైతులకు లబ్ది చేయని మీరు ఇప్పుడు చేస్తామని చెపితే ప్రజలు నమ్మె పరిస్థితి లో లేరన్నారు. మీ గత చరిత్ర విప్పితే బాగుండదని..? మేం ఎం చేశామో ప్రజలకు చెప్పేందుకు పక్కా లెక్కలు ఉన్నాయని తెలిపారు. ఉగ్ర వాదులకు అడ్డగా మార కుండా జగిత్యాలను చూసుకుంటే చాలన్నారు. ఆదాని, అంబానీ లు బీజేపీ పాలన లో ఎదిగినట్లు మాట్లాడుతున్నారని, చరిత్ర లో ఇందిరా గాంధీ, రేవంత్ రెడ్డి ఎందుకు వెళ్లి వంగి వంగి ఫోటోలు దిగారో చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలన లో చేసిన యుద్ధాలలో ఆర్ఎస్ఎస్ ప్రధాన పాత్ర ను అప్పటి పీఎం నెహ్రూ గుర్తించి పరేడ్ లో కితాబు ఇచ్చారని చెపుతుందని చెప్పారు. పీఎం మోడి కిషన్ సమ్మాన్ యోజన కింద రైతుల కోసం పెట్టుబడి సాయం, యూరియా పై మొత్తంగా ఏడాదికి సబ్సిడీ వంటి 24 వేల విలువ చేసే సబ్సిడీ అందజేస్తున్నారని తెలిపారు. ఎంపీ అరవింద్ అన్న బాండ్ పేపర్ హామీ మేరకు పసుపు బోర్డు మంజూరు చేశారని, క్వింటాల్ కు రూ. 13 వేలు పలుకుంతుందన్నారు. నిజామా బాద్ పార్లమెంట్ సెగ్మెంట్ లో 18 లక్షల మందికి ఉచితంగా పీడీఎస్ రైస్, 4 కోట్ల మంది పేదలకు ఇండ్లు, 6 లక్షల పేదలకు ఆయూష్మాన్ భారత్ కార్డులు, 70 వేల మంది సుకన్య యోజన కార్డు దారులు, 6 వేల కోట్ల రుణాలు మహిళా సంఘాలకు రుణాలు, వీధి వ్యాపారులకు వడ్డీ లేని రుణాలు, ముద్రా లోన్లు మంజూరై య్యాన్నారు. అరవిందన్న ప్రత్యేక చొరవ తో రూ. 3500 కోట్ల తో ఆర్మూర్ టూ మంచిర్యాల్ 4 లైన్స్ రోడ్డు, 53 వేల కోట్ల తో రైల్వే స్టేషన్ అధునీకరణ పనులు జరుగుతున్నాయని వివరించారు. జగిత్యాల జిల్లా కు నవోదయ స్కూల్ సాంక్షన్ అయిందని, గ్రామీన్ సడక్ యోజన్ కింద 80 గ్రామాలను కలిపేలా 22 రోడ్లు మంజరు చేశాం.. చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయని చెప్పారు. మహా కాళేశ్వర్ కారిడార్, కాశీ కారిడార్, రామాలయ నిర్మాణం మోడీ హాయం లో జరిగాయన్నారు. గుళ్లు కట్టామని చెపుతున్న జీవన్ రెడ్డి అంకూల్ కు కొండగట్టు కోనేరు, ధర్మపురి గోదావరి ఎందుకు కనిపించలేదో చెప్పాలని ప్రశ్నించారు. కొడంగల్ కు సీఎం రేవంత్ రెడ్డి 4 వేల కోట్లు తీసువెళ్లారని, ఇప్పటికైనా ఫండ్స్ తీసుకురావాలని సూచించారు. గతం లో వైఎస్ రాజశేకర్ రెడ్డి హాయం లో ఎమ్మెల్యే ఓడిన జీవన్ రెడ్డికి మినిస్టర్ పదవి వచ్చిందని, ఇప్పుడు ప్రజలు జీవన్ రెడ్డిని ఓడగొట్టినా మినిస్టర్ పదవి దక్కుతుందని జోస్యం చెప్పారు. ఆరవింద్ అన్నను గెలుపు తో కేంద్ర మంత్రి పదవి వరిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర, కేంద్ర మినిస్టర్ల తో జగిత్యాలను అభివృద్ధి చేసుకుందమన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షుడు రంగు గోపాల్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అనుమల్ల కృష్ణహరి, జగిత్యాల రురల్ మండల్ అధ్యక్షుడు నలువాల తిరుపతి, పట్టణ ప్రధానకార్యదర్శి ఆముద రాజు, జిల్లా కోశాధికారి సుంకేట దశరథ్ రెడ్డి, సింగం పద్మ, కాసేటి తిరుపతి, వంశీ, ప్రశాంత్ మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ కుల గణన బడుగు, బలహీన వర్గాలకు ఎంతో మేలు : గంగం జలజ

జగిత్యాల ఫిబ్రవరి 27 (ప్రజామంటలు):



బీసీ కులగణనతో రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు చేకూరుతుందని జగిత్యాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు గంగం జలజ అన్నారు. బీసీల కుల గణనకు ఆమోదం తెలుపుతూ అసెంబ్లీ లో తీర్మానం చేయడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ సంక్షేమ సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో బీసీ కులగణన పై అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించాయని, దీనికి రాష్ట్రంలోని బీసీ సమాజం తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామ న్నారు. బడుగు బలహీన వర్గాల బలోపేతమే లక్ష్యంగా అసెంబ్లీలో బీసీల కుల గణన అంశాన్ని ప్రవేశపెట్టి ఆమోదింపచేసిన ప్రభుత్వానికి కృత్ణతలు తెలిపారు.ఈ సందర్భంగా కుల గణన కోసం అనేక సార్లు ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద, హైదరాబాదు లోని ఇందిరా పార్క్ వద్ద దీక్ష చేసి బిసిల గురించి నిరంతరం పోరాటం చేస్తూ బిసిల అభ్యుదయానికి కృషి చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పోరాట ఫలితమే కుల గణనన అని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంతేగాక తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం కూడా స్పందించి బిసి కుల గణన చేపట్టాలని డిమాండ్ చేశారు.

## నేటి నుండే ఇంటర్ పరీక్షలు

**విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రంలో ఉండాలి**

భీమదేవరపల్లి ఫిబ్రవరి 27 (ప్రజామంటలు):



తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఈ నెల 28 నుండి ప్రారంభం కానున్నాయి. ఉ. 9 గం.ల నుండి మ. 12 గం.ల వరకు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా స్థానిక ఏకెవిఆర్ జూనియర్ కళాశాలలో సిబ్బందికి పరీక్షల విధుల పట్ల అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా పరీక్షల ముఖ్య కార్యనిర్వహణాధికారి అధికారి సదానందం మాట్లాడుతూ విద్యార్థులు ఉదయం 9 గంటల లోపు పరీక్ష హాలులోకి అనుమతిస్తారని, ఆ తర్వాత నిమిషం ఆలస్యం అయినా అనుమతించబడదన్నారు. అలాగే మాల్ ప్రాక్టీస్ కు పాల్పడినట్లయితే డిబార్ చేస్తారని స్పష్టం చేశారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాసే విధముగా వ్యవహరించాలని సూచించారు. అలాగే విద్యార్దులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ చీఫ్ సూపరింటెండెంట్. జి. శ్రీకాంత్, డిపార్టుమెంటల్ ఆఫీసర్ జి.మొగిలి సన్నాహక సమావేశంలో పలు సూచనలు అందించారు.

## శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంకు రూ. 25,116 విరాళం

**అందజేసిన "నాంపెల్లి కుటుంబీకులు"**

కొడిమ్యాల ఫిబ్రవరి 27 (ప్రజామంటలు):

కొడిమ్యాల మండల కేంద్రంలో నిర్మాణం జరుగుతున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయమునకు కొడిమ్యాల వాస్తవ్యులు అమెరికాలో స్థిరపడిన నాంపెల్లి సూర్యప్రకాష్-మంజు కుమారులు అక్షజ్, అభినయ్ తల్లిదండ్రులు రామయ్య సార్ (రిటైర్డ్ టీచర్)-లలితా దేవి ల కుటుంబం ఆలయానికి "శాశ్వత చందాదారులు" గా 25,116 రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయానికి ధన రూపేనా సహకరించిన దాతలకు అర్చకులు నాగరాజు రమేష్ స్వామివారి తీర్థ ప్రసాదములు అందజేసి మంగళ శాసనములతో ఆశీర్వదించారు. ఆలయ నిర్మాణానికి, అభివృద్ధికి సహకరించిన దాతల కుటుంబానికి నిర్మాణ కమిటీ తరపున, భక్తుల తరపున, గ్రామస్తుల తరపున ప్రత్యేక ధన్యవాదములు.



## కీ.శే. శివశంకర్ కు నివాళులర్పించిన మున్నూరు కాపు సంఘం

జగిత్యాల ఫిబ్రవరి 27( ప్రజామంటలు):



భారత సామాజిక న్యాయశిఖరం జస్టీస్ పుంజాల శివశంకర్ 7 వ వర్ధంతి కార్యక్రమాన్నీ స్థానిక ఎస్ వి ఎల్ ఆర్ గార్డెన్స్ లో మున్నూరు కాపు నాయకులు ఆయనకు ఘణంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపులు రాష్ట్ర సంఘం పిలుపుమేరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను తమ డిమాండ్ లను అంగీకరించాలని కోరారు. 1. శివశంకర్ కి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించి గౌరవించాలి. 2. అతని స్మారక పోస్టల్ స్టాంప్ విడుదల చేయాలి. 3. భారత పార్లమెంట్ లో చిత్రపటం ఆవిష్కరించాలని. 4. కేంద్ర ప్రభుత్వం , రాష్ట్ర ప్రభుత్వం అతని జయంతి వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని, 5. రాష్ట్ర ప్రభుత్వం ట్యాంక్ బండ్ పై విగ్రహం నెలకొల్పాలని, 6. నల్సార్ న్యాయ విశ్వ విద్యాలయకి కు శివశంకర్ పేరు పెట్టాలన్నారు, 7. కొత్తగా నిర్మించబోయే తెలంగాణ హైకోర్టు ప్రాంగణానికి ఆయన పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. 8. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వం శివ శంకర్ జీవిత చరిత్రని పాఠ్యాంశంగా చేర్చాలని మున్నూరు కాపు సంఘం నాయకులు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ అద్యక్షులు కందూకూరి రవిబాబు, ప్రదాన కార్యదర్శి బొల్లోజి అరుణ్ కుమార్, అసోసియేట్ అద్యక్షులు డా. అరిగెల అశోక్, కందుకూరి క్రిష్ణా రెడ్డి, విశ్రాంత జాయింట్ కలెక్టర్, సలహాదారులు హరి అశోక్ కుమార్, అయిల సత్యనారాయణ, కళ్యాణ మండపం అద్యక్షులు బండారి రాజ్ కుమార్, మున్నూరు కాపు వర్తక వ్యాపార సంఘం అద్యక్షులు దీటి అంజయ్య పటేల్, కళ్యాణమండపం ఉపాద్యక్షులు సిరిపురం రాజేశం, కోశాధికారి అంగలి రాజన్న, కార్యదర్శి, బారతపు లింగా రెడ్డి, గంగం స్వామి, రత్నా కర్, జనగం రాజిరెడ్డి, చకినాల గంగన్న మున్నూరు కాపు నాయకులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా కొనసాగుతున్న అతిరుద్ర మహాయాగం

లక్షెట్టిపేట ఫిబ్రవరి 27 (ప్రజామంటలు):



చతుర్వేద స్వాహాకార పురస్సర శత చండి ప్రయుక్త అతిరుద్ర మహా యాగం లక్షెట్టిపేట పట్టణ పురోహితులు కొత్తపల్లి లక్ష్మీ భరద్వాజ శర్మ వైదిక నిర్వహణలో,చికిలి అగస్త్య శాస్త్రి ఘనపాటి ఆచార్యత్వములో, చికిలి వశిష్ట నారాయణ శాస్త్రి ఘనాపాటి బ్రహ్మత్వములో మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మహానంద టాకీస్ ఎదురుగా 26-02-2024 సోమవారం నుండి 01-03-2024 శుక్రవారం వరకు కొనసాగునని పట్టణ పురోహితులు కొత్తపల్లి పవన్ కుమార్ శర్మ, కొత్తపల్లి ఫణీంద్ర కుమార్ శర్మ, కొత్తపల్లి భరద్వాజ శర్మ, హనుమాన్ మందిర్ ట్రస్ట్ సభ్యులు తెలిపారు. భక్తులు సంప్రదాయ దుస్తులతో పాల్గొనాలని తెలిపారు. రెండవ రోజు మంగళ వారం గురు వందనము, గోపూజ,వేద స్వస్తి, స్థాపిత మండప ఆరాధన, అతి రుద్ర పారాయణం, రుద్రాభిషేకము, చండీ పారాయణం, స్థాపిత దేవత హవవనములు, రుద్ర హవనము, చతుర్వేద హవనము, వేద పారాయణ కార్యక్రమాలు నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని తిలకించి నేత్రానంద భరితులయ్యారు.

ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో కొత్తగా వచ్చిన ఎంపీడీవోను సన్మానించిన ఎంపీపీ జాజాల భీమేశ్వరి, జడ్పిటిసి కంఠం భారతి, ఎమ్మార్వో ప్రసాద్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# ఇంటర్మీడియెట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి



**ఈనెల 28 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం**

**ఒక నిమిషం ఆలస్యమైనా అనుమతించరు**

జనగామ ఫిబ్రవరి 27 (ప్రజామంటలు):

ఇంటర్మీడియేట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జనగామ జిల్లా ఇంటర్మీడియెట్ విద్యా అధికారి శాఖ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరట్ లోని డీఐఈవో కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ నెల 28 నుంచి మార్చి 16 వరకు ఇంటర్మీడియేట్ పరీక్షలు జరుగుతాయన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు. జిల్లాలో (మొదటి, రెండవ) సంవత్సరం కలిపి మొత్తం 9140 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయనున్నారని తెలిపారు. కావున మొదటి సంవత్సరం నుంచి జనరల్ విద్యార్థులు మొత్తం 3166, వొకేషనల్ విద్యార్థులు 1197 మంది పరీక్షలకు హాజరు కానున్నారన్నారు. అదే విధంగా రెండవ సంవత్సరం నుంచి జనరల్ విద్యార్థులు 3578, వొకేషనల్ విద్యార్థులు 1198 మంది పరీక్షలు రాయనున్నట్లు వివరించారు. జిల్లాలో మొత్తం 18 పరీక్ష కేంద్రాలను కేటాయించినట్లు తెలిపారు. ఒక ఫ్లయింగ్ స్క్వాడ్, ఇద్దరు సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించినట్లు తెలిపారు. అలాగే హాల్ టికెట్, పెన్, పెన్సిల్, రబ్బర్, ఎగ్జామ్ ప్యాడ్, మాథెమాటికల్ పరికరాలు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించనున్నట్లు వివరించారు. నోటు బుక్కులు, సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలకు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి లేదని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంటాయన్నారు. జిల్లాలో జనగామ మండలానికి (10,) నర్మెట్ట కు ఒకటి, స్టేషన్ ఘనపూర్ కు 3, జాఫర్గడ్ కు ఒకటి, పాలకుర్తి కి ఒకటి, కొడకండ్ల కు ఒకటి, దేవరుప్పుల కు ఒకటి మొత్తం (18) పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వెబ్ సైట్లో నుంచి హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం పరీక్షల కోసం విద్యార్థులు పడే మానసిక ఒత్తిడి నుంచి బయటపడేందుకు (14416) టోల్ ఫ్రీ నంబర్ కు సంప్రదించాలని కోరారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా నిపుణులు తగు సలహాలు, సూచనలు అందిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయరాజు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# విజయసంకల్ప యాత్రలో విశేషమైన స్పందన

మెట్ పల్లి ఫిబ్రవరి 27 (ప్రజామంటలు):



మెట్ పల్లి పట్టణం బిజెపి పార్టీ కార్యాలయంలో బీజేపీ జాతీయ మహిళ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ప్రెస్ మీట్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ.... విజయసంకల్ప యాత్ర లో ప్రజల నుండి విశేషమైన స్పందన లభిస్తుంది. ప్రధాని మోడీ ఏళ్ల నుండి పరిష్కారం కానీ సమస్యలకు పరిస్కారం చూపారు ఆర్టికల్ 370, ట్రిపుల్ తలాక్ వంటివి చేసి చూపరన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బీజేపీ బిఆరెయస్ రెండు పార్టీ లు ఒక్కటే అని దుష్ప్రచారం చేస్తున్నాయాని, బిఆరెయస్ కాంగ్రెస్ లోపాయికారి ఒప్పందంతో పని చేస్తుందన్నారు.కేంద్రంలో కాంగ్రెస్ అధికారం లోకి వస్తేనే హామీలు నెరవేరుతాయని నమ్మబలుకుతూ 6 గ్యారంటీ లతో అబద్దాలు ఆడుతున్నారని కాంగ్రెస్ అధికారం లో కి వచ్చేది లేదు ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుతుంది. కాళేశ్వరం విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి పక్షం లో ఉన్నప్పుడు సిబిఐ విచారణ అంటూ మాట్లాడిన రేవంత్ రెడ్డి ఇప్పుడు అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు మాట్లాడటం లేదు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు మూరపల్లి సత్యనారాయణ రావు, బిజెపి రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధోనికేల నవీన్, రావుల రామ్నాథ్, కొక్కు గంగాధర్, సుంకిట విజయ్, గోపనవేలి రమేష్ యాదవ్, నరేష్, యాదగిరి, బాబు, సదాశివ్, మండల అధ్యక్షులు పంచర్ విజయ్, శ్రీనివాస్ లింగారెడ్డి, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మరో రెండు గ్యారెంటీలు



**500 రూపాయలకు గ్యాస్ సిలిండర్**

**200 వందల యూనిట్ల కరెంటు ఫ్రీ ప్రారంభం**

**సీఎం రేవంత్ రెడ్డి, జువ్వాడి ఫోటోలకు పాలాభిషేకం**

మెట్ పల్లి ఫిబ్రవరి 27 (ప్రజామంటలు):

మెట్ పల్లి శాస్త్రి చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ వారి ఆధ్వర్యంలో మరో రెండు గ్యారెంటీలు. గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకు రెండు వందల యూనిట్ల కరెంటు ఫ్రీ ప్రారంభించిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నరసింహారావు ఫోటోలకు పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు గ్యారెంటీ పథకాలతో ఎలక్షన్లో హామీ ఇచ్చామని అదేవిధంగా వెంటనే గ్యారెంటీ పథకాలు ప్రజలకు అందజేస్తుందని ప్రతిపక్షాలు ఆరోపణలు మానుకోవాలని గత బిఆర్ఎస్ పార్టీ చేసిన అప్పులు అవినీతి ద్వారా రాష్ట్రం అప్పులో ఊబిలో ఉందని దానిని రేవంత్ రెడ్డి ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పన ఉద్యోగస్తులకు ఒకటో తేదీన జీతాలు వస్తున్నాయని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుందని ప్రభుత్వంపై ప్రతిపక్ష నాయకులు చేస్తున్న ఆరోపణలు ప్రజలు నమ్మరని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి రాంప్రసాద్, కౌన్సిలర్లు మర్రి సహదేవ్, యామ రాజయ్య, మార్గం గంగాధర్, చర్లపల్లి రాజేశ్వర్గౌడ్, పిప్పర రాజేష్, పట్టణ యూత్ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్ ,ఎర్రోళ్ల హనుమాన్లు, చరణ్ సింగ్, కొమ్ముల సంతోష్, శంకర్, జాజాల రాజ్కుమార్, సుంకేట ఆనంద్ , షేక్ మొహమ్మద్, షకీల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాలికలకు కరాటే ఆత్మరక్షణ విద్య



**మూడు నెలల శిక్షణ ముగింపు కార్యక్రమం**

మల్లాపూర్ ఫిబ్రవరి 27 (ప్రజామంటలు):

మల్లాపూర్ మండల కేంద్రంలోని మొగిలిపేట గ్రామంలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సమగ్ర సర్వశిక్ష అభియాన్ కింద ప్రవేశపెట్టిన బాలికలకు కరాటే ఆత్మరక్షణ విద్య మూడు నెలల శిక్షణ ముగింపు కార్యక్రమంలో బాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొగిలిపేట ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మినారాయణ ఇంఛార్జి ప్రదానోపాధ్యాయులు లింగన్న ఆధ్వర్యంలో బాలికల కరాటే ప్రదర్శన పాఠశాల ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది. అనంతరం బి.జె.పి. కార్యకర్త యువ నాయకులు గోల్కొండ ప్రవీణ్ కుమార్ విద్యార్థినులకు విరాళంగా ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఈ కరాటే శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థినిలకు ఉత్తమ ప్రతిభ పురస్కారాలు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, యువ నాయకులు ప్రవీణ్ కుమార్ చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మీ నారాయణ ఇన్చార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు లింగన్న ఉపాధ్యాయ బృందం, బి.జె.పి కార్యకర్త యువ నాయకులు గోల్కొండ ప్రవీణ్ కుమార్, మిట్టపల్లి మహేష్ రెడ్డి రెబ్బస్ సంజీవ్,రమణాచారి ,కరాటే శిక్షకులు వంశీ నాయుడు, జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్, విద్యార్దులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.



**సెలక్షన్ గ్రేట్ లెవెల్ 13 ఇన్ ద పే ఆఫ్ మ్యాట్రిక్స్ ఆఫ్ ఐపీఎస్ గా జగిత్యాల జిల్లా ఎస్పీ శ్రీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ కి పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ కాగా ' ఎస్పీ' ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన మహమూద్ అలీ అఫ్సర్ చైర్మన్ సెంట్రల్ ఎత్తేహద్ మిల్లత్ ఈ ఇస్లామీయ హింద్ మరియు మీర్ కాజిమ్ అలీ మాజీ అధ్యక్షులు ముస్లిం సెంట్రల్ కమిటీ, జగిత్యాల.**



**జగిత్యాల జిల్లా సెలక్షన్ గ్రేట్ లెవెల్ 13 ఇన్ ద పే ఆఫ్ మ్యాట్రిక్స్ ఆఫ్ ఐపీఎస్ గా జిల్లా ఎస్పీ శ్రీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ కు పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన పోలీసు అధికారులు..**

**జగిత్యాల మినీ పద్మనాయక కల్యాణ మండపంలో జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత అధ్యక్షతన మంగళవారం జరిగిన జగిత్యాల జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ యాస్మిన్ భాషా, కోరుట్ల శాసనసభ్యులు డా. సంజయ్. జెడ్పీ సీఈఓ గౌతం రెడ్డి, డిప్యూటీ సీఈఓ రఘువరన్ ,జెడ్పీటీసీలు,ఎంపీపీలు, జిల్లా స్థాయి వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.**



# నేడు జగిత్యాల మునిసిపల్ చైర్ పర్సన్ ఎన్నిక



జగిత్యాల ఫిబ్రవరి 27 (ప్రజామంటలు):

జగిత్యాల లో నేడు 28న జరిగే జగిత్యాల పురపాలక సంఘ చైర్ పర్సన్ ఎన్నిక విషయంలో బి.ఆర్.ఎస్. పార్టీ కౌన్సిల్ సభ్యులకు విప్ జారికోసం బి.ఆర్.ఎస్. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కేసిఆర్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ లకు ఆథరైజ్డ్ లెటర్ అందజేత. ఈ పత్రాన్ని ఎన్నికల అధికారి గౌతం రెడ్డి, జెడ్పీ సీఈఓ కి అందజేసిన జగిత్యాల బి.ఆర్.ఎస్. పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్, ఉపాధ్యక్షులు వొల్లెం మల్లేశం, ప్రధాన కార్యదర్శి అల్లాల ఆనందరావు, నాయకులు దావ సురేష్, నీలి ప్రతాప్ తదితరులు.

# మంత్రి పొన్నం పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుమాలిన చర్య

భీమదేవరపల్లి / హుస్నాబాద్ ఫిబ్రవరి 27 (ప్రజామంటలు):



ప్రజాహిత యాత్రలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుమాలిన చర్య. ఒక రాజకీయ నాయకులు హిందుత్వాన్ని నమ్ముకొని హిందువుల ఓట్లతో గెలిచి, హిందుత్వానికి మచ్చ తెచ్చిన మూరు?డు బండి సంజయ్, చేతనైతే ఎన్నికల్లో పోటీ చేసి గెలవాలని ఇలాంటి పిచ్చెక్కిన మాటలను మాట్లాడి ఓట్లు దండుకోవాలను కోవడం సరైనది పద్ధతి కాదు ఇప్పటికీ నిన్ను హిందువులు నమ్మరని తలకెక్కిన నోటు దొరుసు మాటలు అందుకు నిదర్శనం . అసెంబ్లీ ఎన్నికల్లో ఒకసారి బుద్ధి చెప్పారు. అయినా నీలో మార్పు రాలేదు పార్లమెంటు ఎన్నికల్లో మరోసారి బుద్ధి చెప్పి నిన్ను ఎర్రగడ్డకు పంపించడం కాయమని అన్నారు. ఇప్పటికైనా మా మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నకు బహిరంగంగా క్షమాపణ చెప్పి హిందూ సమాజానికి క్షమాపణ చెప్పి తేనె నీకు రాజకీయ భవిష్యత్తు ఉంటుంది లేనిపక్షంలో ప్రజలు రాళ్లతో కొట్టడం ఖాయమని అది హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంగానే ప్రారంభమవుతుందని ఈరోజు శాంతియుతంగా రాములపల్లి గ్రామంలో నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను బిజెపి గుండాలు కర్రలతో, కత్తులతో దాడి చేయడం జరిగింది దీన్ని తీవ్రంగా ఖండిస్తూ రాబోయే కాలంలో బిజెపి పార్టీ నీ బొంద పెట్టే టైం దగ్గర పడిందని హెచ్చరించారు.

# మహిళల భద్రత, రక్షణ కు షీ టీమ్స్‌తో మరింత భరోసా

జగిత్యాల ఫిబ్రవరి 27 (ప్రజామంటలు):




మహిళలు, విద్యార్థినులు ఆపద సమయంలో జిల్లా షీ టీమ్ నెంబర్ 8712670783 ద్వారా పిర్యాదు చేయవచ్చని ఏఎస్ఐ వలిబేగ్ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జ్యోతిబా పూలే స్కూల్ , కాలేజ్, లక్ష్మిపూర్ లో షీ టీం, ఏ హెచ్టి యూ టీమ్, ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళలు, బాలికల, విద్యార్థిని విద్యార్థుల రక్షణకు పోలీస్ శాఖ తరఫున షీ టీమ్ ను ఏర్పాటు చేసినట్లు షీ టీం ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తునట్లు తెలిపారు. షీ టీమ్ సభ్యులు ప్రత్యక్షంగా ఫిర్యాదులు తీసుకుంటారని లేదా 8712670783 వాట్సప్ ద్వారా కూడా పిర్యాదులు స్వీకరిస్తారని తెలిపారు. మహిళలు, బాలికలపై ఆన్లైన్లో అసభ్యకర పోస్టులు పెట్టే సైబర్ నేరగాళ్లపై కూడా సైబర్, షీ టీమ్ సమన్వయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు. జిల్లా పరిధిలో పాఠశాలలు/ కళాశాలలను ఎంపిక చేసి ఒక్కో పాఠశాలకు ఇద్దరి చొప్పున విద్యార్థినులకు సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్,ఆకతాయిల వేధింపులను అరికట్టడంలో ప్రత్యేక శిక్షణ ఇచ్చి సైబర్ అంబాసిడర్లుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఆపదలో ఉన్న మహిళలు బాలికలు విద్యార్థిని విద్యార్థులు వెంటనే జిల్లా షీ టీం ఫోన్ నెంబర్ 8712670783 కి కాల్ చేసిన కాని, వాట్సాప్ ద్వారా సందేశం పంపించి వెంటనే షీ టీమ్స్ సహాయం పొదలని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ఏ ఎస్ ఐ లు వలీ బెగ్, శంకరయ్య , ఉమెన్ కానిస్టేబుల్ లు సౌజన్య, పూజిత, మంజుల, ఉపాధ్యాయులు విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి బస్టాండ్ కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ధర్నా

**రహదారిపై బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం**

ఎల్కతుర్తి ఫిబ్రవరి 26 (ప్రజామంటలు):



రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆయన కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ పొన్నం ప్రభాకర్ గౌడ్, ఆయన కుటుంబ సభ్యులకు క్షమాపణలు చెప్పాలని కోరుతూ ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ నాయకులు, ఎల్కతుర్తి మండల కేంద్రంలో కరీంనగర్ వరంగల్ రాష్ట్ర రహదారిపై బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి ధర్నా రాస్తారోకో చేసినారు. శనిగరపు వెంకటేష్, యూత్ జిల్లా జనరల్ సెక్రెటరీ మండల సుమన్ గౌడ్, ఎల్కతుర్తి మాజీ సర్పంచ్ యాదగిరి గౌడ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు పెండ్యాల తిరుపతి, పాక రమేష్ సాతూరి ప్రభాకర్ అత్తర్ అలీ. చింతలపల్లి గ్రామ అధ్యక్షులు అడ్డూరి రమేష్ . రాజేశ్వరరావు, అంబాల జగన్, వర్షాల ప్రదీప్, అంబాల రాజు, కొత్తకొండ అజయ్, మండరాజు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# టాలీవుడ్‌లో డ్రగ్స్ కలకలం

### రాడిసన్‌కు వెళ్లిన మాట వాస్తవమేనన్న క్రిష్



టాలీవుడ్‌లో డ్రగ్స్ కలకలం మరోసారి తెరపైకి వచ్చింది. గచ్చిబౌలి రాడిసన్ హోటల్ డ్రగ్స్ కేసులో పలువురు సినీ ప్రముఖుల పేరు తెరపైకి వస్తున్నాయి. ఇప్పటికే హీరోయిన్ కుషిత కళ్ళపు చెల్లెలు లిషి గణేళిష్ పేరు వెలుగులోకి వచ్చింది. తాజాగా టాలీవుడ్ దర్శకుడు క్రిష్ జాగర్లమూడి పేరు కూడా తెరపైకి వచ్చింది. రాడిసన్ డ్రగ్స్ కేసు వ్యవహారంలో 9 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. వీరందరికీ కొకైన్ విక్రయించిన అబ్బాస్ అలీపై కూడా గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు నిర్వహించిన దాడుల్లో మంజీరా గ్రూప్ డైరెక్టర్ వివేకానంద అనే వ్యక్తితో పాటు పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివేకానంద నిర్వహించిన పార్టీలో దర్శకుడు క్రిష్ ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. డ్రగ్స్ పెడ్లర్ అబ్బాస్ ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో కూడా క్రిష్ పేరు ఉన్నట్లు తేలింది. అయితే దీనిపై క్రిష్ స్పందించారు. 'నేను ఆ హోటల్‌కు వెళ్లిన మాట నిజమే. స్నేహితుల్ని కలవడానికి మాత్రం వెళ్లాను. సాయంత్రం అరగంట ఉండి 6.45 నిమిషాలకు నేను హోటల్ నుంచి బయటకు వచ్చేశాను. ఈ విషయం పోలీసులు కూడా తెలియజేశాను. దీనిపై నన్ను ఒక స్టేట్‌మెంట్ అడిగారు అని క్రిష్ తెలిపారు. అయితే టాలీవుడ్ తారల డ్రగ్స్‌పై పోలీసులు దృష్టి సారించడం కలకలం రేపుతోంది. ఎప్పుడు ఎవరి పేరు బయటకు రానుందో అని ఉత్కంఠగా ఉంది.

# శరవేగంగా గేమ్‌ఛేంజర్ నిర్మాణం

### మార్చి 27న రానున్న అప్‌డేట్



స్టార్స్ బర్త్‌డే వేడుకలు అంటే అభిమానుల కోలాహలం మామూలుగా ఉండదు. అదే రోజు అభిమానులకు తమ చిత్రాల అప్‌డేట్‌లతో ట్రీట్ ఇస్తుంటారు స్టార్ హీరోలు. ప్రచార చిత్రాలు, ఫస్ట్ లుక్, గ్లింప్స్, సింగిల్స్ పేరుతో రకరకాల అప్‌డేట్స్ అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపుతుంటారు. మార్చి నెలలో రామ్‌చరణ్ పుట్టినరోజు వస్తోంది. ఈ సందర్భంగా ఆయన నటిస్తున్న చిత్రాలకు సంబంధించి హంగామా షురూ కానుంది. మార్చి 27న రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా 'గేమ్ ఛేంజర్' నుంచి తాజా అప్‌డేట్ రానుందని తెలుస్తోంది. శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా చిత్రీకరణ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. సినిమాను ఈ ఏడాదిలోనే విడుదల చేయడానికి సన్నాహాలు జరుగు తున్నాయి. దసరా లేదా దీపావళి పండుగల సమయంలో విడుదల చేసే అవకాశం ఉందని నెట్టింట వార్తలు వైరల్ అవుతున్నాయి. అది ఎప్పుడనే విషయంపై చరణ్ పుట్టినరోజున స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే రామ్‌చరణ్ నటిస్తున్న గేమ్ ఛేంజర్' చిత్రానికి సంబంధించి పలు వార్తలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. 'గేమ్ ఛేంజర్' సినిమా గేమ్ ఛేంజింగ్ మూమెంట్ కానుందని, 'ఇందులో రామ్‌చరణ్ మాస్, క్లాస్, రగ్డ్, అఫీషియల్ ఇలా ఒక మనిషి జీవితంలో ఎన్ని రకాలుగా ఉండగలడో అన్ని రకాలుగా ఈ చిత్రంలో కనిపిస్తాడు' అని రచయిత సాయి మాధవ్ బుర్రా ఓ ఇంటర్వ్యూలో చెప్పిన వీడియో క్లిప్ ట్రెండ్ అవుతోంది. మరో నటి కారుణ్య గేమ్ ఛేంజర్ నెక్స్ట్ లెవల్‌లో ఉంటుందని తెలిపారు. ఈ చిత్రాన్ని శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. బ్లాక్‌బస్టర్ 'ఆర్‌ఆర్‌ఆర్' తర్వాత మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో ప్రస్తుతం గేమ్ చేంజర్ సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. ఈ పొలిటికల్ డ్రామాకి సంబంధించిన అప్‌డేట్‌ల కోసం రామ్‌చరణ్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం చరణ్ పుట్టినరోజు సందర్భంగా మార్చి 27న గేమ్ ఛేంజర్ సినిమాను విడుదల చేసే అవకాశం ఉందని తెలిసింది. త్వరలో దీనిపై అధికారిక ప్రకటన రానుందట. కాగా కియారా అద్వానీ ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తుండగా, అంజలి, శ్రీకాంత్, ఎస్‌జె సూర్య, నవీన్ చంద్ర వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇక ఈ సినిమాలో రామ్ చరణ్ తన కెరీర్ లోనే బెస్ట్ లుక్‌లో కనిపించబోతున్నాడు. ఆర్‌ఆర్‌ఆర్ సినిమాలోని నాటు నాటు? పాటకి ఆస్కార్ వచ్చిన తర్వాత, రామ్ చరణ్ తేజ్ ఇమేజ్ గ్లోబల్ రేంజ్ కి వెళ్ళింది. అందుకే శంకర్ కూడా చరణ్ సినిమాని ఆ రేంజ్‌లోనే ప్లాన్ చేశాడు. మొత్తానికి భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాలో బరువైన ఎమోషన్స్ తో పాటు గ్రాండ్ విజువల్స్ కూడా ఉండబోతున్నాయి.

# అందం ఆరబోసిన.... రుహానీశర్మ

రుహానీ శర్మ తెలుగునాట ఇప్పుడు ఎక్కువగా చేస్తున్న నటి ఈ ముద్దుగుమ్మనే. సుశాంత్ హీరోగా వచ్చిన చిలసౌ చిత్రంతో తెలుగు ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ హిమాచల్ సుందరి ఆ తర్వాత హిట , నూటొక్క జిల్లాల అందగాడు, హర్, డర్టీ హరి వంటి చిత్రాలతో పాటు సంక్రాంతికి విడుదలైన సైంధవ్, మార్చిలో విడుదల కానున్న ఆపరేషన్ వాలంటైన్ చిత్రాలలోను నటించింది.



గ్లామర్ విషయంలో ఎలాంటి మోహమాటం లేని ఈ అమ్మడు హీరోయిన్ గానే చేస్తా అని మడి కట్టుకోని కూర్చోకుండా వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ వెళ్తోన్న ఈ చిన్నది ప్రస్తుతం తెలుగులో బిజీ అర్టిస్ట్‌గా మారింది. ఆమె హీరోయిన్‌గా నటించిన శ్రీరంగ నీతులు త్వరలో విడుదల కానుండగా మరో నాలుగైదు చిత్రాలు, వెబ్ సిరీస్‌లు లైన్‌లో పెట్టింది. ఇక తను చేసే పాత్రల్లో అవసరమైతే అంతకు మించి అనేలా అంగాంగ ప్రదర్శనలు, ఇంటిమేట్ సన్నివేశాలలోనూ ఎలాంటి జంకు లేకుండా నటించడం ఈ అమ్మడి ప్రత్యేకత. ఇప్పటికే తన గ్లామర్ షోతో, బోల్డ్ యాక్టింగ్‌తో తనకంటూ సపరేటు అభిమాన వర్గాన్ని సంపాదించుకున్న రుహానీ. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. నిత్యం తను పాల్గొనే ఫొటో షూట్లతో పాటు, విహారయాత్రల ఫొటోలను, షేర్ చేస్తూ కుర్రకారుకు నిద్రను దూరం చేస్తోంది. తాజాగా కాసేపటి క్రితం అంతకుమించి అనేలాంటి ఫొటోలను షేర్ చేయగా ఆ ఫొటోలు సోషల్‌మీడియాకు పట్టిన బూజును దులిపేస్తున్నాయి.

## శ్రీహరికోటకు విజ్ఞాన యాత్రకు వెళ్ళిన చిన్నారులు

సికింద్రాబాద్ ఫిబ్రవరి 27 (ప్రజామంటలు):



చిన్నారి విద్యార్థుల విజ్ఞాన, విహారయాత్రలో భాగంగా అశ్రిత అనే స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న బాలుర హోమ్స్కు చెందిన 50 మంది విద్యార్థులు అంతరిక్ష పరిశోధనకేంద్రం శ్రీహరికోటకు తరలి వెళ్ళారు. ఈమేరకు విజ్ఞాన బస్సు యాత్రను జిల్లా సంక్షేమ అధికారి అక్కేశ్వరరావు ప్రారంభించారు. అజీమ్ ప్రేమ్ జీ ఫౌండేషన్, పీపుల్ హెల్పింగ్ చిల్డ్రన్ సంస్థల సహకారంతో చిన్నారుల విజ్ఞాన యాత్రను నిర్వహించినట్లు సెక్రటరీ నాగరాజు తెలిపారు. శ్రీహరికోటకు చేరుకున్న విద్యార్థులకు అక్కడ భారత దేశపు ఇస్రో సంస్థ చేపడుతున్న అంతరిక్ష కార్యక్రమాలను, విజ్ఞాన పరిజ్ఞాన విషయాలపై అవగాహన కల్పించారు. అశ్రిత సంస్థ హైదరాబాద్ లో గత కొంతకాలంగా మూడు పిల్లల హోమ్స్ బాలుర, బాలికలకు వేర్వేరుగా నిర్వహిస్తున్నారు. చిన్నారి పిల్లలకు విద్య, ఆహారం, పోషణ, వైద్యంతో పాటు ఆశ్రయం కల్పిస్తుండటం పట్ల పలువురు అశ్రిత సంస్థ నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో సంస్థ సెకటరీ నాగరాజు, ప్రతినిధులు వెంకటేశ్వర్లు, సిబ్బంది శేఖర్, హరీష్ చంద్ర, రాజు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలి

### డిఈ ఏ. రాజిరెడ్డి

గొల్లపల్లి ఫిబ్రవరి 27 (ప్రజామంటలు):



విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలని విద్యుత్ శాఖ డిఈ ఏ.రాజిరెడ్డి ఉద్యోగులు, సిబ్బందికి సూచించారు. మంగళవారం రోజు మల్యాల గొల్లపల్లి విద్యుత్ ఓఅండ్ ఎం సిబ్బందికి అంతర్గత సమర్థత అభివృద్ధి కోసం మల్యాలలో అవగాహణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఈ ఏ.రాజిరెడ్డి మాట్లాడుతూ వినియోగదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, 33 కెవి, 11 కెవిల లైన్ల నిర్వహణ తరచుగా పరిశీలిస్తూ కరెంట్ అంతరాయం లేకుండా సరఫరా చేయాలని సూచించారు. గృహజ్యోతి పథకం గురించి వినియోగదారుల సందేహాలను నివృత్తి చేయాలనీ, ఐ ఆర్ డి ఏ విధానం లోనే బిల్లింగ్ చేయాలనీ , నిర్ణీత సమయంలో కరెంట్ బిల్లుల రీడింగ్ తీయాలని,కాలిపోయిన, చెడిపోయిన మీటర్లను వెంటనే మార్చి సరైన బిల్లులను అందజేయాలన్నారు. ఎక్కడైనా ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతే వెంటనే వాటిస్థానంలో మరొక్క దానిని ఏర్పాటుచేసి పంటలు ఎండి పోకుండా చూడాలన్నారు. విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. సిబ్బంది హెడ్ క్వార్టర్లోనే ఉండి వినియోగదారులకు సత్వర సేవలందిస్తూ సంస్థకు మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. ఈ సమావేశంలో, ఏడిఈ వరుణ్ కుమార్ , బాలలింగంలు, ఏఈలు, సబ్ ఇంజనీర్లు, మల్యాల గొల్లపల్లి ఏఇ దివాకర్ రావు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు 5వ తరగతిలో ప్రవేశములకు దరఖాస్తులకు ప్రకటన

జగిత్యాల ఫిబ్రవరి 27 (ప్రజామంటలు):

గిరిజన సంక్షేమ శాఖ అర్హత గల గిరిజన విద్యార్థిని విద్యార్థులను వాటర్ స్పోర్ట్స్ అకాడమీ బోయిన్ పల్లి హైదరాబాద్ మరియు మోడల్. స్పోర్ట్స్ పాఠశాల జాతర్ల బాలుర (ఆదిలాబాద్ జిల్లా), కిన్నెరసాని బాలుర (బి.డి. కొత్తగూడెం జిల్లా), ఉట్నూర్ బాలుర (ఆదిలాబాద్ జిల్లా, కొత్తగూడ బాలుర (మహబూబాబాద్ జిల్లా, ఆసిఫాబాద్ బాలికలు (కె. బి ఆసిఫాబాద్ జిల్లా), కాచనపల్లి బాలికలు (బి.డి. కొత్తగూడెం జిల్లా) పాఠాశాలలలో 2024-25 సంవత్సరమునకు గాను 5వ తరగతి లో ప్రవేశముల కొరకు ధరఖాస్తుల స్వీకరించవలసినదిగా కోరినారు. కావున, ఆసక్తి గల జగిత్యాల జిల్లాలోని గిరిజన బాల బాలికలు తమ ధరఖాస్తులు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జగిత్యాల కార్యలయ పని వేళలో సమర్పించవలెను. విద్యార్థుల వయస్సు తేది. 31-08-2024 నాటికి (9) సంవత్సరముల నుండి (11) సంవత్సరముల లోపు కలిగి ఉండవలెను. ఇట్టి ఎంపిక జిల్లా స్థాయి కమీటి ద్వార దేహ దారుడ్య పరీక్షల అనంతరము ఎంపిక చేయబడును. కరీంనగర్ జిల్లాలో తేది. 04-03-2024 నుండి 06-03-2024 వరకు ఎంపిక ప్రక్రియ జరుపబడును. వివరములకు ఫోను నం. 90591 75379 లో సంప్రదించగలరని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, జగిత్యాల ఒక ప్రకటనలో తెలిపారు.

## మహాభారతంతో మొదలు కానున్న కల్కి కథ

ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న సోషియో ఫాంటసీ చిత్రం 'కల్కి 2898 ఏడీ' నిర్మాణం నుంచే ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ తుదిదశకు చేరుకుంది. మే 9న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్ గ్లింప్స్‌తో పాటు ఇటీవల విడుదల చేసిన 'జస్ట్ ది వార్మ్ అప్' వీడియోకు అద్భుతమైన స్పందన లభించింది. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న చిత్ర దర్శకుడు నాగ్‌అశ్విన్ సినిమా టైటిల్‌తో పాటు కథాంశంలోని ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. ఈ సినిమా కథ మహాభారత కాలంలో మొదలై 2898 కాలంలో ముగుస్తుందని చెప్పారు. గతంలో ప్రారంభమై భవిష్యత్తులో ముగుస్తుంది కాబట్టి ఈ టైటిల్ పెట్టామని తెలిపారు. ఆయన మాట్లాడుతూ '6000 సంవత్సరాల కాల వ్యవధిలో జరిగే కథ ఇది. భూత, భవిష్యత్ కాలాలను ఆవిష్కరిస్తూ ఓ సరికొత్త ప్రపంచాన్ని సృష్టించాం. ప్రతి సన్నివేశంలో భారతీయత ఉట్టిపడుతుంది. హాలీవుడ్ సైన్స్ ఫిక్షన్ చిత్రం 'బ్లేడ్ రన్నర్'తో ఈ సినిమాకు ఎలాంటి పోలికలు ఉండవు. ఈ సినిమా ఛాయలు ఏమాత్రం కనిపించకుండా జాగ్రత్తలు తీసుకున్నాం' అని చెప్పారు. ఈ చిత్రంలో అమితాబ్‌బచ్చన్, కమల్‌హాసన్, దీపికా పడుకోన్ వంటి అగ్ర తారలు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## షారుఖ్ ఖాన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన జాన్ సీనా

ప్రముఖ డబ్ల్యూడబ్ల్యూఈ రెజ్లర్స్ జాన్ సీనాకు భారతదేశం అంటే ప్రత్యేకమైన ప్రేమ. అతను తరచుగా భారతీయులు, ఆచార వ్యవహారాల గురించి మాట్లాడుతుంటాడు. అలాగే భారతీయ ల గురించి పోస్ట్ చేస్తాడు. తాజాగా ఆయన షారుఖ్ ఖాన్‌పై ఓ పాట పాడారు. ఈ వీడియో చూసిన కింగ్ ఖాన్ సోషల్ మీడియా వేదికగా జాన్ సీనాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతే కాదు తన లేటెస్ట్ పాటలను వారికి పంపుతామని ట్వీట్ చేశారు. ఈ ట్వీట్‌పై జాన్ సీనా కూడా వెంటనే స్పందించారు.

# క్రికెటర్లకు బిసిసిఐ తాయిలం

## వేతన వ్యవస్థను సవరించే యోచన

**ముంబై,ఫిబ్రవరి27:** మరికొన్ని రోజుల్లో ప్రారంభంకానున్న ఐపీఎల్ 2024ను దృష్టిలో పెట్టుకుని పలువురు ఆటగాళ్లు టెస్ట్ క్రికెట్‌కు ముఖ్యంగా రంజీ ట్రోఫీకి దూరంగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకునే దిశగా అడుగులువేస్తోంది. ఆటగాళ్లను టెస్ట్ క్రికెట్ వైపు మళ్లించడానికి అదిరిపోయే ప్లాన్ సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగానే ప్రస్తుతం ఉన్న వేతన వ్యవస్థను సవరించాలని ఆలోచిస్తోంది. ఓ నివేదికగా ప్రకారం.. ఒక క్యాలెండర్ ఇయర్‌లో అన్ని టెస్ట్ సిరీస్‌లు ఆడే ఆటగాళ్లకు వార్షిక రిటైనర్ కాంట్రాక్ట్‌తోపాటు అదనంగా బోనస్ కూడా ఇచ్చే పద్ధతిని తీసుకురావాలని బోర్డు భావిస్తోంది. ఉదాహరణకు ఎవరైన ఆటగాడు క్యాలెండర్ ఇయర్‌లోని అన్ని టెస్ట్ సిరీస్‌లు ఆడితే అతనికి వార్షిక కాంట్రాక్టుతోపాటు అదనంగా బోనస్ రూపంలో రివార్డు కూడా ఇస్తారు. దీంతో ఆటగాళ్ల ఆదాయం పెరగ నుంది. తద్వారా ఆటగాళ్లు రెడ్ బాల్ క్రికెట్ వైపు ఆకర్శితులవుతారని బీసీసీఐ భావిస్తోంది. ప్రస్తుతం భారత ఆటగాళ్ల వార్షిక కాంట్రాక్టులు నాలుగు గ్రేడ్‌లుగా ఉన్నాయి. ఏ, ఏ, బీ, సీగా ఉన్నాయి. ఏ గ్రేడ్ కింద ఉన్న ఆటగాళ్లు ఏడాదికి రూ.7 కోట్లు, ఏ గ్రేడ్ కింద ఉన్న ఆటగాళ్లు రూ.5 కోట్లు, బీ గ్రేడ్ కింద ఉన్న ఆటగాళ్లు రూ.3 కోట్లు, సీ గ్రేడ్ కింద ఉన్న ఆటగాళ్లు కోటి రూపాయల ఆదాయం పొందుతున్నారు. మ్యాచ్ ఫీజు వారికి చూస్తే టెస్టుల్లో ఒక మ్యాచ్‌కు రూ.15 లక్షలు, వన్డేల్లో రూ.6 లక్షలు, టీ20ల్లో



రూ.3 లక్షలుగా ఉంది. కాగా ప్రస్తుతం జరుగుతున్న రంజీ ట్రోఫీలో పలువురు భారత ఆటగాళ్లు పాల్గొనక పోవడంపై బీసీసీఐ సీరియస్‌గా ఉన్న సంగతి తెలిసిందే. శ్రేయాస్ అయ్యర్, ఇషాన్ కిషన్ వంటి ఆటగాళ్లు బీసీసీఐ కార్యదర్శి జైషా ఆదేశాలను పక్కనపెట్టి మరి రంజీ ట్రోఫీకి దూరంగా ఉంటున్నారు. కెప్టెన్ రోహిత్ శర్మ, హెడ్ కోచ్ రాహుల్ ద్రావిడ్ సదరు ఆటగాళ్ల తీరుపై అసంతృప్తితో ఉన్నారు.

# ఎవరైనా గెలవడానికే ఆడుతారు

## ఓటమిపై బెన్‌స్టోక్స్ సమాధానం



**రాంచీ,ఫిబ్రవరి27:** భారత్‌లో టెస్టు సిరీస్ కోల్పోవడంతో బజ్‌బాల్ ఆటపై వస్తున్న విమర్శలను ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్‌స్టోక్స్ ఖండించాడు. 5 మ్యాచ్‌ల సిరీస్‌లో తొలి టెస్టులో 28 పరుగుల తేడాతో విజయం సాధించిన ఇంగ్లాండ్ వరుసగా మూడు టెస్టుల్లో ఓటమిపాలై సిరీస్ కోల్పోయింది. రాంచీ టెస్టు అనంతరం జరిగిన మీడియా సమావేశంలో దూకుడుగా ఆడటం వల్లే ఓడిపోతున్నారా అని అడిగిన ప్రశ్నకు స్టోక్స్ తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. 'దూకుడుగా ఆడటం అంటే ఏమిటి? ప్రతి ఒక్క జట్టు గెలవాలనే బరిలో దిగుతుంది. మా విజయానికి ఉత్తమ మార్గం ఏది అనుకంటే ఆ వ్యూహాన్నే అనుసరిస్తాం. విజయం సాధిస్తే ఎవరూ ఏం మాట్లాడరు. కానీ ఫలితం మరోలా వస్తే విమర్శలు మొదలౌతాయి. మా వ్యూహాల వల్లే ఓడిపోయాం అని ఎవరైనా అంటే నేను దాన్ని ఖండిస్తాను'అని అన్నాడు. కోచ్ బ్రెండన్ మెకల్లమ్ , కెప్టెన్ బెన్ స్టోక్స్ సారథ్యంలో ఇంగ్లాండ్ సిరీస్‌ను కోల్పోవడం ఇదే తొలిసారి. బజ్‌బాల్ వ్యూహంతోనే ఇంగ్లాండ్ జట్టు స్వదేశంలో న్యూజిలాండ్, దక్షిణాఫ్రికాపై, పాకిస్తాన్‌ను వారి సొంత గడ్డపై ఓడించి సిరీస్‌లు గెలుచుకుంది. గతేడాది యాషెస్ సిరీస్‌లోనూ 2–2తో డ్రాగా ముగించింది. బజ్‌బాల్ ఆటతో సిరీస్ కోల్పోవడం ఇదే మొదటిసారి. కానీ మేము ఇంకా చాలా సిరీస్‌లు ఆడాల్సి ఉంది. ఓడిన జట్టులో కొంత నిరాశే ఉంటుంది. మేము తిరిగి పుంజుకుంటాం' అని స్టోక్స్ అన్నాడు. నాలుగో టెస్టులో ఓటమిపాలైన తర్వాత వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో ఇంగ్లాండ్ 8వ స్థానానికి పడిపోయింది. నాలుగో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో ఆధిక్యంలో ఉన్న ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్ తక్కువ స్కోరుకే కుప్పకూలడంతో భారత్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

## ఐపీఎల్ 2024కు విరాట్ కోహ్లీ డౌటే!

గత కొన్ని రోజులుగా టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ జట్టుకు దూరంగా ఉంటున్న విషయం తెలిసిందే. వ్యక్తిగత కారణాలతో స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరుగుతున్న అయిదు టెస్టుల సిరీస్‌కు అతడు దూరమయ్యాడు. అయితే ప్రస్తుతం లండన్‌లో ఉంటున్న విరాట్.. వచ్చే నెలలో ఆరంభమయ్యే ఐపీఎల్ 2024లో ఆడుతాడా? లేదా? అని ఇప్పుడు అందరి మెదడలను తొలుస్తున్న ఏకైక ప్రశ్న. దీనిపై భారత మాజీ కెప్టెన్ సునీల్ గవాస్కర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. సోమవారం జరిగిన ఓ కార్యక్రమంలో సునీల్ గవాస్కర్ పాల్గొనగా.. 'ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌కు దూరమైన విరాట్ కోహ్లీ.. త్వరలోనే ఐపీఎల్ 2024లో ఆడనున్నాడు. బ్రేక్ తర్వాత ఆడుతున్న విరాట్ పరుగుల దాహంతో ఉంటాడా?' అనే ప్రశ్న ఎదురైంది. ఈ ప్రశ్నకు గవాస్కర్ వ్యంగ్యంగా సమాధానం ఇచ్చాడు. 'ఏవో కారణాలతో విరాట్ కోహ్లీ ఇప్పుడు ఆడట్లేదు. ఐపీఎల్ 2024 అయినా ఆడతాడా?. ఐపీఎల్ కూడా ఆడడేమో' అని సన్నీ అన్నాడు. ప్రస్తుతం లిటిల్ మాస్టర్ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. విరాట్ కోహ్లీ, అనుష్క శర్మ దంపతులు రెండోసారి తల్లిదండ్రులైన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 15న లండన్‌లోని ఓ ఆసుపత్రిలో అనుష్క పండంటి మగబిడ్డకు జన్మినిచ్చారు. ఈ విషయాన్ని కాస్త ఆలస్యంగా విరాట్ సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకున్నాడు. తమ కుమారుడికి అకాయ్ అని



నామకరణం చేసినట్లు కూడా తెలిపాడు. ప్రస్తుతం కోహ్లీ తన కుటుంబంతో కలిసి లండన్‌లో ఉన్నాడు.మార్చి 22 నుంచి ఐపీఎల్ 17వ సీజన్ ఆరంభం కానుంది. ఆరంభ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్‌తో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడనుంది. ఈ మ్యాచ్‌కు ఇంకా చాలా సమయం ఉంది. ప్రస్తుతం లండన్ లో ఉన్న విరాట్ కోహ్లీ.. త్వరలో భారత్ వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఐపీఎల్ 17వ సీజన్ ప్రారంభానికి ముందు బెంగళూరు ఏర్పాటు చేసే సన్నాహక శిబిరంలో అతడు పాల్గొనవచ్చు.

## టీమిండియా కెప్టెన్‌గా రవిచంద్రన్ అశ్విన్?

టీమిండియా వెటరన్ ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ తన కెరీర్‌లో వందో టెస్టు ఆడేందుకు సిద్ధమయ్యాడు. ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో మార్చి 7 నుంచి ధర్మశాల వేదికగా ఆరంభం కానున్న చివరి టెస్టుతో యాష్ ఈ మైలురాయిని అందుకుంటాడు. భారత్ తరఫున 100 టెస్టులు ఆడిన 14వ ఆటగాడిగా అశ్విన్ నిలవనున్నాడు. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండ్యూలర్ 200 టెస్టులు ఆడిన విషయం తెలిసిందే. రాహుల్ ద్రవిడ్, వీవీఎస్ లక్ష్మణ్, అనిల్ కుంబ్లే, సునీల్ గవాస్కర్, కపిల్ దేవ్, సౌరవ్ గంగూలీ, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, హర్భజన్ సింగ్, వీరేందర్ సెహ్వాగ్, చటేశ్వర్ పుజారా లాంటి వారు 100కు పైగా టెస్టులు ఆడారు. ఐదో టెస్టుకు టీమిండియా రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మకు విశ్రాంతిని ఇవ్వాలని బీసీసీఐ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే సిరీస్‌ను భారత్ సొంతం చేసుకున్న నేపథ్యంలో వరుసగా క్రికెట్ ఆడుతున్న హిట్‌మ్యాన్‌కు రెస్ట్ ఇవ్వాలని భావిస్తున్నట్లు సమాచారం. నాలుగో టెస్టు?కు దూరమైన భారత వైస్ కెప్టెన్ జస్ప్రీత్ బుమ్రా.. ఐదో టెస్టుకూ అందుబాటులో ఉంటాడో లేదో ఇంకా తెలియరాలేదు. ఒకవేళ చివరి టెస్టుకు రోహిత్, బుమ్రా దూరమైతే.. ఆర్ అశ్విన్‌కు భారత జట్టు పగ్గాలను బీసీసీఐ అప్పగించే అవకాశం ఉంది.కెరీర్‌లో 100 టెస్టు ఆడనున్న ఆర్ అశ్విన్‌కు గౌరవార్థం కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇప్పటికే భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ కూడా 100 టెస్టు ఆడుతున్న అశ్విన్‌కు జట్టు పగ్గాలను అప్పజెప్పాలని కోరాడు.

# షమీ మోకాలికి సర్జరీ విజయవంతం

## కోలుకోవడానికి మూడు నెలల సమయం

**ముంబై,ఫిబ్రవరి27:** భారత స్టార్ పేసర్ మహమ్మద్ షమీ మోకాలికి జరిగిన సర్జరీ విజయవంతమైంది. అతడు కోలుకోవడానికి కనీసం మూడు నెలల సమయం పడుతుంది. దీంతో ఐపీఎల్ 2024కి పూర్తిగా దూరం కానున్న షమీ జూన్‌లో జరగనున్న టీ20 ప్రపంచకప్‌నకు అందుబాటులో ఉండటం అనుమానమే. నా మోకాలికి జరిగిన ఆపరేషన్ విజయవంతమైంది. తిరిగి మైదానంలో అడుగు పెట్టడానికి ఎదురుచూస్తున్నాను. కానీ కోలుకోవడానికి సమయం పడుతుంది' అని ఎక్స్ (ట్విటర్) వేదికగా తెలిపాడు. వరల్డ్‌కప్ 7 మ్యాచుల్లో 24 వికెట్లు పడగొట్టి జట్టు ÷నైల్‌కు వెళ్లడంలో కీలక పాత్ర పోషించిన షమి చివరగా ఆస్ట్రేలియాతో జరిగిన ప్రపంచకప్్గ ÷నైల్‌లో ఆడాడు. అనంతరం గాయం బారిన పడి చికిత్స కోసం ఇంగ్లాండ్ వెళ్లాడు. ఆ తర్వాత పూర్తిగా జట్టుకు దూరమై ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 సిరీస్, దక్షిణాఫ్రికా టూర్, ప్రస్తుతం స్వదేశంలో ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌కు అందుబాటులోకి రాలేదు. ఐపీఎల్‌లో గుజరాత్ జట్టు పేస్ బౌలింగ్‌కు నాయకత్వ విధుల్లో ఉన్న షమీ 2024 సీజన్‌కు దూరమవడం ఆ జట్టుకు పెద్ద ఎదురు దెబ్బ. 2022 సీజన్‌లో గుజరాత్ తరఫున 20 వికెట్లు పడగొట్టి విజేతగా నిలవడంలో కీలక పాత్ర పోషించాడు. 2023 సీజన్‌లోనూ 28 వికెట్లు సాధించాడు.



## 33 బంతుల్లోనే సెంచరీ

### నమీబియా బ్యాటర్ నికోల్ రికార్డు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి27:నమీబియా క్రికెటర్ జాన్ నికోల్ లోఫ్టీ ఈటన్ చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ టీ20ల్లో అత్యంత వేగవంతమైన సెంచరీ బాదిన బ్యాటర్‌గా అవతరించాడు. నేపాల్ వేదికగా జరిగిన త్రైపాక్షిక సిరీస్‌లో ఈ ఘనత సాధించాడు. కేవలం 33 బంతుల్లోనే వంద పరుగులు పూర్తి చేసి సరికొత్త రికార్డు నెలకొల్పాడు. కాఠ్‌మాండూ వేదికగా నేపాల్, నమీబియా, నెదర్లాండ్స్ మధ్య సిరీస్ జరుగుతోంది. మంగళవారం నేపాల్, నమీబియా మధ్య తొలి టీ20 మ్యాచ్ జరగ్గా.. 11 ఓవర్‌లో క్రీజులోకి వచ్చిన ఈ 22 ఏళ్ల కుర్రాడు బౌలర్లకు చుక్కలు చూపించాడు. 11 ఫోర్లు, 8 సిక్సులు బాది కేవలం 33 బంతుల్లోనే శతకం పూర్తి చేశాడు. దీంతో అంతర్జాతీయ టీ20ల్లో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన ఆటగాడిగా అవతరించాడు. నికోల్ ధనాధన్ బ్యాటింగ్‌తో ఈ మ్యాచ్‌లో నమీబియా నెగ్గగా.. అతడు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. ఇప్పటివరకు నేపాల్ ఆటగాడు కుశాల్ మల్లా పేరు మీదున్న ఈ రికార్డ్‌ను నికోల్ అధిగమించాడు. గతేడాది ఆసియా క్రీడల్లో నేపాల్ – మంగోలియా మధ్య జరిగిన మ్యాచ్‌లో కుశాల్ వేగవంతమైన సెంచరీని సాధించాడు. 34 పరుగుల్లో శతకం పూర్తి చేశాడు. ఇందులో 8 ఫోర్లు, 12 సిక్సలు ఉన్నాయి.

## క్రికెట్‌పై కసిలేని వారిని జట్టులోకి తీసుకోవద్దు

### రోహిత్ వ్యాఖ్యలను సమర్థించిన గవాస్కర్



**ముంబై,ఫిబ్రవరి27** టెస్టు క్రికెట్ ఆడే ఆకలి లేని క్రికెటర్లను జాతీయ జట్టులో చేర్చుకోకూడదన్న కెప్టెన్ రోహిత్ శర్మ వ్యాఖ్యలను భారత దిగ్గజ బ్యాటర్ సునీల్ గవాస్కర్ సమర్ధించాడు. రోహిత్ చెప్పింది పూర్తిగా నిజం. టెస్టు క్రికెట్ ఆడాలనుకునే వారినే ఎంపిక చేయండి. ఇది నేను ఎప్పటినుంచో చెబుతున్నాను. భారత క్రికెట్ వల్లే ప్రతి ఆటగాడికి పేరు, డబ్బు, గుర్తింపు వచ్చాయి. భారత క్రికెట్ పట్ల ప్రతి ఆటగాడు విధేయత చూపాలి. ఎవరైనా ఏ కారణం చేతనైనా పదే పదే దేశానికి ఆడను అని అంటే కచ్చితంగా యువ ఆటగాళ్లకు మరిన్ని ఎక్కువ అవకాశాలివ్వాలి. ఇలాంటి వైఖరిని సెలెక్టర్లు అలవర్చుకుంటే భారత క్రికెట్‌కు అది మేలు చేస్తుంది. ' అని గవాస్కర్ అన్నాడు. రాంచీలో నాలుగో టెస్టు విజయం సాధించి సిరీస్ సొంతం చేసుకున్న తర్వాత కెప్టెన్ రోహిత్ శర్మ మాట్లాడుతూ 'ఎవరికైతే ఆకలి ఉందో వాళ్లకే అవకాశాలు ఇస్తాం. టెస్టుల్లో తక్కువ అవకాశాలే వస్తాయి. వాటిని ఉపయోగించుకోలేని వాళు బయటికి వెళ్లిపోతారు. టెస్టు క్రికెట్ అత్యంత కఠినమైంది. అందులో విజయవంతం కావాలంటే ఎంతో తపన ఉండాలి. అది ఉన్న వాళ్లకే ప్రాధాన్యం ఇస్తాం' అని అన్నాడు.

## నన్ను నిరంతరం వెన్ను తట్టిన ద్రావిడ్

### గెలుపు తరవాత శుభ్‌మన్ గిల్ ఆసక్తికర వ్యాఖ్య



**ముంబై,ఫిబ్రవరి27:** నాలుగో టెస్టులో విజయం సాధించి టీమ్ఇండియా సిరీస్ సొంతం చేసుకున్న సందర్భంగా భారత యువ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ గురించి ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నాడు. తనను నిరంతరం ప్రోత్సహించేది ఆయనే అంటూ ద్రవిడ్ చెప్పిన మాటలను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశాడు. మీరు కాకపోతే ఎవరు? ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు– రాహుల్ ద్రవిడ్ అని అందులో ఉంది. ఈ సిరీస్‌కు ముందు గిల్ గత 12 ఇన్నింగ్స్‌లో కనీసం అర్ధ శతకం కూడా చేయలేకపోయాడు. వరుసగా విఫలమవుతూ వచ్చాడు. అనేక శుభారంభాలను పెద్ద స్కోర్లుగా మలచలేకపోయాడు. అయినా కోచ్ రాహుల్ ద్రవిడ్ అతడికి అండగా నిలిచారు. అనంతరం వైజాగ్ టెస్టులో సెంచరీ చేసి తిరిగి గాడిన పడ్డ గిల్ ఆ తరువాత మూడో టెస్టులో 90 పరుగులతో పాటు తప్పక గెలవాల్సిన కీలకమైన నాలుగో టెస్టులో ఒత్తిడిని ఎదుర్కొంటూ అర్ధశతకంతో జట్టును గెలిపించాడు. దీనిపై పలువురు ఆటగాళ్లు అతడిని ప్రశంసిస్తున్నారు. ఈ సిరీస్‌లో శుభ్‌మన్ గిల్ 48 సగటుతో 342 పరుగులు చేశాడు. 2021లో ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టు తర్వాత గిల్ నిలకడగా ఆడలేకపోయాడు. ఈ సంవత్సరంలో 10 ఇన్నింగ్స్‌లో 43 సగటుతో 388 పరుగులు చేశాడు. రాంచీ టెస్టులో 120 పరుగులకే 5 వికెట్లు కోల్పోయిన కీలక దశలో ఒత్తిడిని తట్టుకుని అర్ధశతకంతో జట్టును గెలిపించాడు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com